
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 211 | ది. 28-10-2025 | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 211 | Date : 28-10-2025 | Tuesday | Pages : 8 | Rs.1/- |


## అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దు

**విజయవాడ, అక్టోబరు 27 (వార్తాప్రభ) :** భారీ వర్షాలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ అప్రమత్తమయ్యారు. రేపు విజయవాడలో షాపులు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు. మెడికల్, పాలు, కూరగాయల షాపులు తప్ప ఏవీ ఏ దుకాణం ఓపెన్ చేయెుద్దని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించారు. మరోవైపు మొంథా తుపాను నేపథ్యంలో మంగళవారం విజయవాడలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ హెచ్చరికలతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (వీఎంసీ) అధికారులు అప్రమత్తమయ్యారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. మెడికల్ షాపులు, కూరగాయలు, పాల విక్రయ దుకాణాలు తెరచుకోవచ్చని తెలిపారు.

## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ బాధ్యతలు స్వీకరణ





**అమరావతి,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** జస్టిస్ చీకటి మానవేంద్రనాథ్ రాయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ఆయన తో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయిం చారు. జస్టిస్ మానవేంద్ర రాయ్ స్వస్థలం ఉమ్మడి విజయనగరం జిల్లా పార్వతీపురం.న్యాయవిద్య అభ్యసించిన తదుపరి 2002 లో జిల్లా జడ్జి క్యాడర్లో నియమితులై వీరు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో న్యాయ సేవలు అందజేశారు.2015 జూలై నుండి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ గా మరియు 2019 జూన్ నుండి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలు అందజేయగా 2023 నవంబర్ లో గుజరాత్ హైకోర్టుకు బదిలీపై వెళ్లారు.గుజరాత్ హైకోర్టు నుంచి బదిలీపై సొంత రాష్ట్రానికి వచ్చిన ఆయన తిరిగి రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా బాధ్య తలు చేపట్టారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడిషనల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం, ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వ కేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నా రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆస్తి-ప్రాణ నష్టం నుంచి రక్షించడమే ప్రభుత్వ లక్ష్యం

- తుఫాన్ పై ప్రతి గంటకు బులిటిన్ రియల్ టైం లో అప్డేట్స్
- నిరంతర సమాచారానికి శాటిలైట్ ఫోన్లు, మొబైల్ టవర్ల ఏర్పాటు
- పునరావాస కేంద్రాల్లోని వారికి నిత్యావసరాల పంపిణీ
- సమీక్షలో అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- తుఫాన్‌పై ముఖ్యమంత్రితో ఫోన్లో మాట్లాడిన ప్రధాని నరేంద్రమోదీ
- రాష్ట్రానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా
- పీఎంవోతో సమన్వయ బాధ్యతలు మంత్రి లోకేష్‌కు అప్పగించిన సీఎం



**అమరావతి,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ ప్రభావాన్ని, నెలకొన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరేలా రియల్ టైమ్‌లో సమాచారం అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం నుంచి ప్రతీ గంటకూ తుఫాన్ బులిటెన్లు విడుదల చేస్తూ, అప్రమత్తం చేయాలని సూచించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో మొంథా తుఫాన్ కారణంగా నెలకొన్న పరిస్థితులు, చేపట్టాల్సిన సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎక్కడా సమాచార పంపిణీ వ్యవస్థకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని చెప్పారు. కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసుకునేందుకు శాటిలైట్ ఫోన్లు వినియోగించాలని, మొబైల్ టవర్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఎక్కువ ఉండే 2,707 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. 110 మండలాల్లోని సచివాలయాల్లో 3,211 జెనరేటర్లను పవర్ బ్యాకప్ కోసం వినియోగించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఎక్కడా కమ్యూనికేషన్ వ్యవస్థకు అవాంతరాలు తలెత్తకూడదన్నారు. తుఫాన్ వల్ల ఎవరూ ప్రమాదాలబారిన పడకూడదని, ఒక్క మరణం సంభవించకూడదనేది ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. సముద్ర తీరంలోని ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. వారికి 25 కేజీల బియ్యంతో సహా నిత్యావసరాలు అందించాలన్నారు. కరువును ఎదుర్కొనేందుకు ఎలా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామో, తుఫాన్లను ఎదుర్కొనేందుకూ పక్కా ప్రణాళికలు రూపొందించి అమలు జరపాలని సీఎం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రధానికి వివరించగా, కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని ప్రధాని భరోసా ఇచ్చారని తెలిపారు. ప్రధాని కార్యాలయంతో సమన్వయం చేసుకునే బాధ్యతను మంత్రి లోకేష్‌కు ముఖ్యమంత్రి అప్పగించారు.

**కృష్ణా జిల్లాలో అతిభారీ వర్షాలకు అవకాశం :** ప్రస్తుతం కాకినాడకు 680 కి.మీ. దూరంలో ఉన్న మొంథా తుఫాన్...16 కి.మీ వేగంతో తీరానికి చేరువ అవుతోందని... దీని ప్రభావంతో ఇప్పటికే ఉత్తర, దక్షిణ కోస్తాలో వర్షాలు కురుస్తున్నాయని... మంగళవారం కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. విద్యాసంస్థలకు ఇప్పటికే సెలవులు ప్రకటించామని తెలిపారు. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులందరినీ వెనక్కి రప్పించినట్టు వెల్లడించారు. గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, పల్నాడు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని తెలిపారు. మంగళవారం రాత్రికి తుఫాన్ తీరానికి చేరే అవకాశం ఉందన్నారు. ఎక్కువ వర్షపాతం కురిసే ప్రాంతాలను గుర్తించి జిల్లా అధికారులు ముందస్తు రక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్, ఎస్డీఆర్ దళాలు అందుబాటులో ఉండాలని, ఫైర్ సర్వీసెస్ కూడా అలెర్ట్‌గా ఉండాలని చెప్పారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ టీమ్, రహదారులు-భవనాల శాఖ, విద్యుత్ శాఖ పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. రహదారులు కోతకు గురైనా, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడినా వెంటనే పునరుద్ధరించేలా మెటీరియల్, మిషనరీ సిద్ధం చేయాలని, కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తుఫాను అనంతరం అంటువ్యాధులు సోకకుండా పారిశుధ్యంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. తుఫాను సమయంలో గర్భిణిలు, బాలింతలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 108, 104 వాహనాలను అందుబాటులో ఉంచి వైద్య సౌకర్యాలు కొనసాగేలా చూడాలన్నారు. యాంటీ స్నేక్ వెనోమ్, యాంటి ర్యాబిస్ వ్యాక్సిన్లు కూడా అన్ని పీహెచ్‌సీల్లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలన్నారు. మరోవైపు పంటనష్టం సంభవించకుండా టార్పాలిన్లు విరివిగా ఉంచాలని, పశుసంపద నష్టపోకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో 851 జేసీబీలు, 757 పవర్ సాలు సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, ఏ ప్రాంతంలో అందుబాటులో ఉంచారనేది మ్యాపింగ్ చేయాలని... తుఫాన్ అనంతరం వీటన్నింటి వినియోగంపైనా ఆడిటింగ్ చేస్తామని సీఎం చెప్పారు. వరద నీరు వెళ్లేందుకు వీలుగా డ్రెయిన్లలో బ్లాక్స్ లేకుండా పటిష్టం చేయాలని నిర్దేశించారు.

**విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు :** 'తుఫాన్ తీరం దాటే సమయంలో ఆస్తి, ప్రాణ నష్టం జరిగేందుకు అవకాశం ఉంటుంది. ఆ సమయంలో ప్రజలు ఎవరూ బయటకు రాకుండా అలర్ట్ చేయాలి. ఎప్పటికప్పుడు సందేశాలు పంపించి అవగాహన పెంచాలి. తిత్లీ, హరికేన్, హుద్‌హుద్ తుఫాన్లపై అనుభవాన్ని ఇందుకు వినియోగించాలి. అన్ని రిజర్వాయర్లు, ట్యాంకులు ఎలా నిర్వహించాలనే దానిపై జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయండి. రియల్ టైమ్‌లో నీటి ప్రవాహాలను పర్యవేక్షించాలి. బలమైన గాలులకు కూలిపోయే అవకాశం ఉన్న చెట్ల కొమ్మలను ముందుగానే తొలిగించాలి.' అని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. అలాగే తుఫాన్ రక్షణ విధుల్లో అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలో మంత్రులు లోకేష్, అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖలకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమం సన్మార్గానికి కఠిన సంస్కరణలు తప్పనిసరి

- "సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్ - ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ట్రెడిషనల్ మీడియా - యాన్ అనాలిసిస్." అంశంపై రవి కుమార్ బొప్పనకు నాగార్జున విశ్వ విద్యాలయం డాక్టరేట్
- డిజిటల్ కంటెంట్ రెగ్యులేటరీ అథారిటీ ఏర్పాటు చెయ్యాలి



**అమరావతి,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఒక డాక్టరల్ అధ్యయనం దేశంలో మీడియా రంగంలో సమగ్ర సంస్కరణలు అవసరమని సూచించింది. ఆచార్య ఆర్.శివరామ ప్రసాద్ మార్గదర్శకత్వంలో రవికుమార్ బొప్పన చేపట్టిన పరిశోధనకు విశ్వ విద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. "సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ స్ట్రాటజీస్ %-% ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ ట్రెడిషనల్ మీడియా- యాన్ అనాలిసిస్." శీర్షికన చేపట్టిన పరిశోధనకు విశ్వ విద్యాలయ పరిశోధక విభాగం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. డాక్టర్ రవి కుమార్ బొప్పనకు మీడియా రంగంలో ముప్పై ఏళ్లకు పైగా అనుభవం ఉంది. ఆయన ఆంధ్రప్రదేశ్ శాసనసభ గౌరవ స్పీకర్‌కు మీడియా లైజన్ ఆఫీసర్‌గా, అలాగే గవర్నర్‌కు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్‌గా పనిచేశారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖలకు మీడియా సమన్వయకర్తగా ఉన్నారు. బొప్పనకు ఎంబీయే, ఎంజేఎంసీ, బీఎల్, ఎం.కాం (అగ్రి. ఎకానామిక్స్), హెచ్‌డీసీఎం., డిగ్రీలు ఉన్నాయి. ఆయన ఏలూరు జిల్లా ( పూర్వపు కృష్ణా జిల్లా) ముదినేపల్లి మండలం పెద్దపాలపర్రు గ్రామానికి చెందినవారు. డా. బొప్పన తన పరిశోధనలో సోషల్ మీడియా నకిలీ ప్రచారాన్ని అడ్డుకునేందుకు మీడియా ఎడ్యుకేషన్ చట్టం తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు డిజిటల్, మీడియా లిటరసీపై అవగాహన పెంచాలని చెప్పారు. సోషల్ మీడియా వల్ల సమాచారం వేగంగా విస్తరించినా, అపోహలు, అసత్య వార్తలకు సైతం అదే కారణం అని ఆయన పేర్కొన్నారు. ఫలితంగా కొన్ని సందర్భాలలో సంప్రదాయ మీడియా విశ్వసనీయతకు సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో డిజిటల్ సాధికారత, మీడియా ఇన్నోవేషన్ ల్యాబ్‌లు, అసత్య వార్తల నియంత్రణ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. నైతిక జర్నలిజాన్ని ప్రోత్సహించే ప్రోత్సాహకాలు ఇవ్వాలని సూచించారు. డాక్టర్ బొప్పన ఏఐ ఆధారిత కంటెంట్ వెరిఫికేషన్ వ్యవస్థలు అవసరమని పేర్కొన్నారు. సమాచారం నిజమా కాదా తెలుసుకోవడానికి ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందని చెప్పారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం%-%2000లో మార్పులు చేసి, లిడిజిటల్ కంటెంట్ రెగ్యులేటరీ అథారిటీ (డీసీఆర్ఏ)లిను ఏర్పాటు చేయాలని సూచించారు.

## తుఫాన్ వార్తలపై సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలి

- థంబ్ నెయిల్లతో ప్రజలను తప్పుదారి పట్టించొద్దు
- సంచలన హెడ్డింగ్‌లతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయెుద్దు
- తుఫాన్ సహాయక చర్యలకు ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉంది
- విపత్కర సమయంలో తప్పుడు ప్రచారాలకు, గందరగోళానికి ఆస్కారం ఇవ్వొద్దు
- మొంథా తుఫాను నేపథ్యంలో హెూం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇలాంటి సమయంలో సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలకు ఆస్కారం ఇవ్వొద్దని హెూం మంత్రి ఒక ప్రకటనలో కోరారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని ఆమె తెలిపారు. రాష్ట్రంపై తుఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ హెచ్చరిక వచ్చినప్పట్నుంచి సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా అలెర్ట్ అయిందని... గత మూడు రోజుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోందని మంత్రి అనిత వివరించారు. సీఎం చంద్రబాబుతో పాటు ఐటీ మంత్రి నారా లోకేష్, తాను ఆర్టీజీ సెంటర్ నుంచి సమీక్షలు నిర్వహించి అన్ని విభాగాలను అలెర్ట్ చేశామని... యంత్రాంగాన్ని సిద్ధం చేశామని అనిత చెప్పారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులందరూ సమన్వయంతో పని చేయడానికి అవసరమైన ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందని...జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించడంతో పాటు... తుఫాను సహాయక చర్యలకు అవసరమైన నిధులను విడుదల చేశారని వివరించారు. అలాగే కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం... మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా కూడా ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం చేరవేస్తోందని ఆ ప్రకటనలో హెూం మంత్రి పేర్కొన్నారు.

**సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంయమనం పాటించాలి..** ఇలాంటి సమయంలో ప్రజలకు వేగంగా సమాచారాన్ని చేరవేసే సోషల్ మీడియా, డిజిటల్ మీడియా సంస్థలు తుఫాను వార్తల కవరేజ్ విషయంలో సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని అనిత అభిప్రాయపడ్డారు.


**మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**ఐ.ఎ. నెం. 758/2024**
**ఇన్**
**ఓ.ఎస్. నెం. 200/2024**
Between :-
ఎస్.కె. హుస్సేన్ ... పిటీషనర్/వాది
And
ఎస్.కె. నాని మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To :-
**రెస్పాండెంట్ నెం. 2 :-**
దన్నె అర్జునుడు, తండ్రి : వెంకటరత్నం, నివాసం : డో.నెం. 29-1446/2, నేరేడ్‌మెట్, హను మాన్ టెంపుల్ దగ్గర, వెస్ట్‌రోడ్ 2, కాకతీయ నగర్, రామకృష్ణాపురం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
పై నెంబరు కేసులో 2వ రెస్పాండెంటు అయిన మీ హాజరు నిమిత్తం పై తెలిపిన శ్రీ గౌరవనీయులైన కోర్టు వారు ది.07-11-2025వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజున అనగా ది. 07-11-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు మీరు గానీ, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్న యెడల శ్రీ కోర్టు వారికి తెలుపు కొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసును మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
**వాయిదా తేది : 07-11-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
**వి. దుర్గా మహేంద్ర**
**కె. శశికళ**
అడ్వకేట్స్, విజయవాడ
27-10-2025

**మహారాజశ్రీ 7వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విజయవాడ**
**ఓ.ఎస్. నెం. 200/2024**
Between :-
ఎస్.కె. హుస్సేన్ ... వాది
And
ఎస్.కె. నాని మరియు ఇతరులు
... ప్రతివాదులు
To :-
**డిఫెన్‌డెంట్/ప్రతివాది నెం. 2 :-**
దన్నె అర్జునుడు, తండ్రి : వెంకటరత్నం, నివాసం : డో.నెం. 29-1446/2, నేరేడ్‌మెట్, హను మాన్ టెంపుల్ దగ్గర, వెస్ట్‌రోడ్ 2, కాకతీయ నగర్, రామకృష్ణాపురం, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
పై నెంబరు కేసులో 2వ డిఫెన్‌డెంట్/ప్రతివాది నెం. 2 అయిన మీ హాజరు నిమిత్తం పై తెలిపిన శ్రీ గౌరవనీయులైన కోర్టు వారు ది.07-11-2025వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజున అనగా ది. 07-11-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు మీరు గానీ, మీ తరపు న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్న యెడల శ్రీ కోర్టు వారికి తెలుపు కొనగలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసును మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
**వాయిదా తేది : 07-11-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
**వి. దుర్గా మహేంద్ర**
**కె. శశికళ**
అడ్వకేట్స్, విజయవాడ
27-10-2025


## మొంథా' తుఫాన్ దూసుకొస్తోంది.. ప్రజలు అప్రమత్తంగా ఉండండి

- అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టండి
- ఆంధ్ర రాష్ట్ర యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్



**తిరుపతి, అక్టోబరు 27 (వార్తాప్రభ) :** 'మొంథా' తుఫాన్ దూసుకొస్తున్న నేపథ్యంలో.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ సూచించారు. అంతేకాకుండా ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలియజేశారు.ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా బలపడి, క్రమంగా పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఆదివారం నాటికి తీవ్ర వాయుగుండంగా, సోమవారం నాటికి తుఫానుగా మారే అవకాశం ఉందన్న భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తిరుపతి జిల్లా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. తుఫానును ఎదుర్కోవడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, సహాయక చర్యలు, పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. తుపాను వల్ల కలిగే నష్టం అంచనా, పరిహారం, దాని పంపిణీ, పునరుద్ధరణ పనులు పూర్తయ్యే వరకు ప్రత్యేక అధికారులు తమ విధులను సక్రమంగా కొనసాగించాలని సూచించారు. ఈతకు వెళ్లి గల్లంతైన వారి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ : చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, వేదాంత పురానికి చెందిన నలుగురు బాలురు సరదాగా ఈత కెళ్ళి స్వర్ణముఖి నదిలో గల్లంతై.., విగత జీవులుగా మారడం పై తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. స్వర్ణముఖీనదిలో గల్లంతైన వారి ఆచూకీ కోసం అహర్నిశలు శ్రమించి, మృతదేహాలను వెలికి తీయించి, తల్లిదండ్రులకు అప్పజెప్పి, బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని, తిరుపతి జిల్లా యంత్రాంగాన్నిఈ సందర్భంగా నరసింహ యాదవ్ అభినందించారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. మొంథా' తుఫాన్ దూసుకొస్తోందనీ.., ప్రజలంతా జాగృతతో ఉండాలని, ప్రజా ప్రతినిధులు, అధికారుల సూచనల మేరకు నడుచుకోవాలని తెలియజేశారు.

# రెస్యూమ్ ఈస్ ఫస్ట్ స్టెప్ ఫర్ జాబ్!!

- “స్ట్రెస్ ఫ్రీ మైండ్”తో ఇంటర్వ్యూ ఫేస్ చేయాలి
- మాక్సిమం రిప్లై ఇవ్వడానికి ప్రయత్నించాలి
- ది బెస్ట్ కెరియర్ కోసం ఎంతైనా కష్టపడాలి
- నెవర్ గివ్ అప్ మైండులో పెట్టుకోవాలి
- ఆర్ టెక్ సొల్యూషన్స్ సీఈవో రోహిత్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**రెస్యూమ్ ఈస్ ఫస్ట్ స్టెప్ ఫర్ జాబ్ అని ఆర్ టెక్ సొల్యూషన్స్ ఫౌండర్, సీఈవో రోహిత్ విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్ టెక్ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈఓ రోహిత్ మాట్లాడుతూ...... “స్ట్రెస్ ఫ్రీ మైండ్”తో ఇంటర్వ్యూ ఫేస్ చేయాలి అని సూచించారు. ఇంటర్వ్యూలో అడిగిన క్వశ్చన్స్ కి మాక్సిమం రిప్లై ఇవ్వడానికి ప్రయత్నించాలి అని తెలిపారు. ది బెస్ట్ కెరియర్ కోసం ఎంతైనా కష్టపడాలి అని అన్నారు. నెవర్ గివ్ అప్ మైండులో పెట్టుకుని ఇంటర్వ్యూలకు హాజరవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపల్ సాంబశివరావు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నుల పండువ గా సత్యసాయి శత జయంతి వేడుకలు



**మల్కాజిగిరి :అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దైవం ఎక్కడోఉండదని, తోటి మానవులకు సాయం చేయడంలోనే ఉంటుందని చాటి చెప్పిన సత్యసాయి బాబా మార్గం అందరికీ అనుసరణీయం అనిమల్కాజిగిరి సత్యసాయి సేవాసమితి సభ్యులుఅన్నారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లోభాగంగా గోపాల్ పట్నాయక్, సునీత దంపతుల ఆధ్వర్యంలో మల్కాజిగిరిలోనిఅన్ని సమితుల సభ్యులతో కలిపి మల్లికార్జున్‌నగర్లో భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపించిభక్తిగీతాలు వీనుల విందుగా సాగాయి. కార్యక్రమంలో గంగాధర్, విజయలక్ష్మి, ఏ.వీ స్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మా అమృతం కిచెన్ , కేటరింగ్ శుభారంభం

*మరిన్ని శాఖలుగా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ యాజమాన్యం శిరీష్, ప్రవీణ్ లను అభినందించిన ఎమ్మెల్యే*



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 27 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మా అమృతం కిచెన్ %డ% కేటరింగ్ ను ముఖ్య అతిథులుగా పిఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మా అమృతం కిచెన్ %డ% కేటరింగ్ యాజమాన్యం శిరీష్, ప్రవీణ్ కి పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ శుభాకాంక్షలు తెలియజేశారు.మరిన్ని శాఖలుగా అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, సుద్దపల్లి విజయకృష్ణ,గోపాల్ రెడ్డి, మధు ముదిరాజ్,రమణ, శ్రీనివాస్ ,రాజ్,వినోద్,మంజు, హేమ,సరస్వతి, జోషి,యాదగిరి, హరి తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి లో స్వచ్ఛ భారత్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 27 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో హఫీజ్ పేట్ గ్రామవాసులు,కాలనీవాసులు ఆధ్వర్యంలో కొత్త కుంట చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో ఇండ్ల చుట్టూ చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు పెరిగిపోయి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారని,అధికారులు మొద్దు నిద్ర మాని ఆఫీసలలో కూర్చోకుండా ఫీల్డ్ మీద తిరిగి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తలారి వినోద్ ముదిరాజ్,కనుక మామిడి శ్రీను గౌడ్,వినాయక నగర్ ప్రెసిడెంట్ కనికి రెడ్డి,రాజు మునిగొండ,రాజు కైతాపురం,రాజు బీసం,శేఖర్, ఫిష్,వెంకట్,తలారి రంజిత్,సూర్యం,శివ,నాగేందర్,ప్రవీణ్ కుమార్,హేమంత్ ముదిరాజ్,స్వీట్ హౌస్ శేఖర్,చిన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధినే సమాధానం!!

- 700 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- టాప్ క్లాస్ ప్రణాళికతో ప్రజా పాలన
- మౌలిక వసతుల కల్పనకై నిరంతర కృషి
- దేడ్ దిమాక్ విమర్శలు పిచ్చ లైట్
- సవాళ్లకు ప్రతి సవాళ్లు విసిరి టైం వృధా చేయం
- మరో రెండేళ్లలో రామగుండం రూపురేఖలు అదుర్స్
- సీఎం, మంత్రి సహకారంతో రోల్ మోడల్ ప్రజాపాలన
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**తాము చేస్తున్న అభివృద్ధినే ప్రతిపక్షాలకు ఇచ్చే సమాధానం అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పరిస్థితులను ఎమ్మెల్యే వివరించారు. సుమారు 700 కోట్ల రూపాయలతో నియోజకవర్గ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని తెలిపారు. అంతర్గత, ప్రధానరోడ్లు, లైటింగ్, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్, సిమ్స్ కళాశాల, రామగుండం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ డెవలప్మెంట్, నర్సింగ్ కాలేజ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్, టెంపుల్స్, ఫిల్టర్ బెడ్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, సెంట్రల్ లైటింగ్ సిస్టం తదితర మౌలిక వసతుల కల్పనకై నిరంతర కృషి చేస్తున్నామని అన్నారు. ఒక్క తట్ట మట్టి తవ్వలేదు, ఒక్క ఇటుక పేర్చలేదు , చిన్న అభివృద్ధి పని ప్రారంభం కాలేదు అని విమర్శలు చేసే దేడ్ దిమాక్ గాళ్ళ విమర్శలు పిచ్చ లైట్ తీసుకుంటామని ఎద్దేవా చేశారు. సవాళ్లకు ప్రతి సవాళ్లు విసిరి టైం వృధా చేయం అని అన్నారు. తనని విమర్శించి ఏదో నాయకుడిగా బిల్డప్ ఇద్దామని అనుకుంటే ప్రజాక్షేత్రంలో బడితపూజ తప్పదని హెచ్చరించారు. మరో రెండేళ్లలో రామగుండం రూపురేఖలు అదుర్స్ అని హర్షం వ్యక్తం చేశారు. మెడికల్ హబ్, ఎడ్యుకేషనల్ హబ్, బిజినెస్ హబ్, టూరిస్ట్ ప్లేస్ గా రామగుండం మారబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేసే మనస్తత్వంతో ముందుకు సాగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ప్రజా పాలనలో తాము రోల్ మోడల్గా నిలుస్తున్నామని అన్నారు. ఈ మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్ తేజస్విని, బొంతల రాజేష్, కొలిపాక సుజాత, ధీటి బాలరాజు, ముస్తఫా, యుగంధర్, ఆసిఫ్ పాషా, మీసాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ఓపెన్ హౌస్!!

- పోలీసు వ్యవస్థ పనితీరుపై వివిధ స్టాల్స్
- ఆఫీసర్స్ “ప్రజెంటేషన్ పర్ఫామెన్స్”కి ఫిదా
- సైబర్ క్రైం, డ్రగ్స్, డాగ్ స్క్వాడ్స్ పైన అవగాహన





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)**గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. షీ టీం, ట్రాఫిక్ కంట్రోల్, సైబర్ క్రైమ్, బందో బస్త్ , డ్రగ్స్ అవేర్నెస్, ఫింగర్ ప్రింట్, డాగ్ స్క్వాడ్ తదితర స్టాళ్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరుపై ఆఫీసర్స్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆఫీసర్స్ “ప్రజెంటేషన్ పర్ఫామెన్స్”కి ఫిదా అయ్యారు పలువురు స్టూడెంట్స్. విద్యార్థులు కేవలం చదువులపైనే కాకుండా సామాజిక సమస్యలపై, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి కూడా తెలుసుకోవాలని అధికారులు విద్యార్థులకు సూచించారు.

# ఎడ్యుకేషన్, అవేర్నెస్ మోస్ట్ ఇంపార్టెంట్!!

- పోలీసు వ్యవస్థ పనితీరుపై వివరించేందుకు వివిధ స్టాల్స్
- “డ్రగ్స్”కు దూరంగా ఉండండి.. సైబర్ క్రైమ్ బారిన పడకండి
- రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతి ఒక్కరికి ఎడ్యుకేషన్, అవేర్నెస్ మోస్ట్ ఇంపార్టెంట్ అని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీసు విభాగాన్ని, ప్రజా భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సోమవారం రామగుండం పరేడ్ గ్రౌండ్స్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రామగుండం సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం చదువులపైనే కాకుండా సామాజిక సమస్యలపై, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర గురించి కూడా తెలుసుకోవాలని కోరారు. పోలీస్ స్టేషన్ ఎలా పనిచేస్తుంది, ప్రజా భద్రత కోసం పోలీసులు ఎలా కృషి చేస్తారు అనే విషయాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని తెలిపారు. సుమారు 1000 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఓపెన్ హౌస్ లో బాంబ్ డిస్పోజల్ టీమ్, బాంబ్ సూట్, బాంబ్ బ్లాంకెట్, వెహికల్ సెర్చ్ మిర్రర్, వివిధ మెటల్ డిటెక్టర్లు వంటి బాంబుల గుర్తింపు, నిర్వీర్యం చేసే పరికరాలను ప్రదర్శించారు. స్నిఫర్ డాగ్స్ (వాసన పసిగట్టే శునకాలు) పేలుడు పదార్థాలను గుర్తించే తమ నైపుణ్యాలను ప్రదర్శించగా, బృందాలు ఎన్ ఎల్ జేడీ, ఎఫ్ ఓ ఎస్ ఎస్ వంటి అధునాతన సాధనాల వినియోగాన్ని పోలీసులు విద్యార్థులకు వివరించారు. ప్రతి అంశాన్ని క్లుప్తంగా వివరించేందుకై స్టాల్స్ ఏర్పాటు చేశారు. డ్రగ్స్”కు దూరంగా ఉండండి.. సైబర్ క్రైమ్ బారిన పడకండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నత అధికారులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిని రూపుమాపుదాం!!

- నిజాయితీగా ఉందాం
- కంపెనీ మనుగడకు కృషి చేద్దాం
- ప్రారంభమైన విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు
- ఆర్జీ-1 ఏరియా జిఎం లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** అవినీతిని రూపుమాపుదాం, నిజాయితీగా ఉందామని ఆర్జీ-1 ఏరియా జిఎం లలిత్ కుమార్ సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు సూచించారు. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆర్జీ-1 ఏరియాలోని జిఎం కార్యాలయంలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ...... దేశ అభివృద్ధికి అవినీతి ఒక ప్రధాన అడ్డంకిగా మారిందని అన్నారు. కేవలం చట్టాలు, నిబంధనలు మాత్రమే కాకుండా ప్రతిఒక్కరూ స్వార్థాన్ని వీడి నిజాయితీతో సామాజిక బాధ్యతను పాటించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థలో అవినీతికి తావు లేకుండా పారదర్శకతతో కూడిన పని సంస్కృతిని నెలకొల్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హనుమంతరావు ఉద్యోగులందరితో పౌరుల సత్య నిష్ట ప్రతిజ్ఞ చేయించారు. ఈ వారోత్సవాలు ఆర్జీ-1 ఏరియాలోని జిడికే 1, 3, 2, 2ఏ ,11 ఇంక్లైన్, ఓపెన్ కాస్ట్-5 గనులతో పాటు ఏరియా ఆసుపత్రి, అన్ని విభాగాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జీఎం చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, పర్సనల్ మేనేజర్, ధనలక్ష్మి భాయ్, లక్ష్మీరాజు, సెక్యూరిటీ ఇన్స్ట్రక్టర్ తదితర ముఖ్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వార్తా ప్రభ హైదరాబాద్

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం!!

- రైతు శ్రమకు న్యాయమైన ధర ఇస్తున్నాం
- అవినీతికి పాల్పడితే సహించేది లేదు
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి/ అంతర్గాం: అక్టోబర్ 27 (వార్తాప్రభ ప్రతినిధి)** 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం మండలం పొట్యాల, మద్దిర్యాల గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు కష్టాలు ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.

## భాగం కేశవులు కి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు

**సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె, సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మండలం కొత్త అంజనాపురం గ్రామపంచాయతీ నివాసి సీపీఐ సీనియర్ నాయకులు భాగం కేశవులు మరణ వార్త తెలుసుకొని, భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని,సాంబశివరావు కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే, సాబీర్ పాషా అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారుసీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య దస్రు సీపీఐ సుజాతనగర్ మండల కార్యదర్శి కోమారి హనుమంతరావు చుంచుపల్లి మండల కార్యదర్శి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగరాజు , డాక్టర్ రమేష్ బాబు , సీపీఐ నాయకులు చంద్ర నరేందర్ , తాళ్లూరి పాపారావు , తాళ్లూరి ధర్మారావు , కుమారి కృష్ణ, బాలు రామయ్య తదితరులు నివాళులు అర్పించారు

## ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇవ్వగల పార్టీ బి.జె.పి. మాత్రమే.

**జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 27 (వార్తాప్రభ):**జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్ లోని ఓయూ కాలనీ ప్రాంతంలో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి స్థానిక బీజేపీ నాయకులతో కలిసి బూత్ నంబర్ 26 %డ% 27 పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ నవంబర్ 11న జరగబోయే ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ప్రజా శ్రేయస్సు,అభివృద్ధి మరియు పారదర్శక పాలన కోసం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని మద్దతు ఇవ్వాలని,ఆయన విజయం ద్వారానే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తప్పా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ పట్టించుకోలేదని విమర్శించారు.బీజేపీ మాత్రమే ప్రజలతో మమేకమై వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపగల పార్టీ అని పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా అభివృద్ధి దిశగా భారత్‌ను ముందుకు తీసుకువెళ్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం ప్రజలకు విశ్వాసం కలిగించింది.అదే మార్గంలో మన రాష్ట్రం కూడా అభివృద్ధి చెందాలంటే,ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి ఓటు వేసి ప్రజలు తమ బాధ్యతను నిర్వర్తించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివసింగ్ రాందీన్,సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్,వసంత కుమార్ యాదవ్,స్వామి గౌడ్, నరసింహరావు,అనిల్ గౌడ్,నందు,వరలక్ష్మి ధీరజ్, నరేందర్ ముదిరాజ్,తిరుపతి,నరసింహ రాజు,సురేష్,దుర్గారామ్,రాఘవేంద్ర,గోపాల్ భారతి భాయ్,స్థానిక బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## 50 ఏళ్లలో 60 తుపానులు.. ఏటా కోస్తాకు కష్టాలు

సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఏపీలోని కోస్తా ప్రాంతం ఏటా తుపాన్ల ధాటికి నష్టపోతోంది. బంగాళాఖాతంలో ఉష్ణోగ్రతల ప్రభావంతో ఏటా తుఫాన్లు సంభవిస్తున్నాయి. ఈ తుఫాన్లు ఏపీలోని శ్రీకాకుళం నుంచి నెల్లూరు మధ్య తీరం దాటుతున్నాయి. ఆ సమయంలో వీచే గాలులు, కురిసే వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లుతోంది. బంగాళాఖాతంలో రెండు సీజన్లలో తుఫాన్లు ఏర్పడుతుంటాయి. కొన్ని మే నెలలో ఏర్పడితే, మరికొన్ని అక్టోబరు, నవంబరు నెలల్లో వస్తుంటాయి. ఈ రెండు సీజన్లలోనూ పంట నష్టం ఎక్కువగా ఉంటోంది. మే నెలలో వచ్చే తుపానుల వల్ల మామిడితోపాటు ఉద్యాన రైతులు నష్టపోతుండగా, అక్టోబరు, నవంబరు నెలల్లో వరి రైతులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు.ఏటా ఏపీని ఏదో ఒక తుపాను తాకుతోంది. దీంతో ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. 1971 నుంచి ఇప్పటివరకు దాదాపు 60 తుఫానులో ఏపీలో తీరం దాటాయి. ఇక పక్కనే ఉన్న ఒడిశా, తమిళనాడు రాష్ట్రాల్లో తీరం దాటే తుపానుల వల్ల కూడా ఏపీలోని కొన్ని ప్రాంతాలు నష్టాన్ని ఎదుర్కొంటున్నాయి. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతుండటం వల్ల తుఫాన్ల తీవ్రత నానాటికి పెరుగుతోంది. 2014లో వచ్చిన హుద్ హుద్ తుఫాన్ బంగాళాఖాతంలో వచ్చిన మిగిలిన అన్ని తుఫాన్ల కంటే పెద్దదిగా చెబుతున్నారు. ప్రభుత్వం వద్ద అందుబాటులో గణాంకాల ప్రకారం 1971లో శ్రీకాకుళం జిల్లా బారువ వద్ద ఒక తుఫాన్ తీరం దాటింది. అది ఉద్దానం ప్రాంతంలో బీభత్సం సృష్టించింది.ఇక 1977లో దివిసీమ ఉప్పెన ఆ ప్రాంతంలో భారీ ఎత్తున ప్రాణ, ఆస్తినష్టాన్ని కలిగించింది. రాష్ట్ర చరిత్రలో దివిసీమ ఉప్పెనను ఇప్పటికీ కథలు కథలుగా చెబుతుంటారు. అదేవిధంగా 1996లో చంద్రబాబు తొలిసారి సీఎం అయిన ఏడాదికి వచ్చిన తుఫాన్ కోనసీమను గడగడలాడించింది. ఇది ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని బులుసుతిప్ప వద్ద తీరం దాటింది. ఆ సమయంలో కోనసీమ వరదలతో తీవ్ర నష్టం వాటిల్లింది. 2000 నుంచి తుఫాన్లకు పేర్లు పెట్టడం ప్రారంభమవగా, 2000 నుంచి 2005 వరకు ఏపీని ఐదు తుపాన్లు తాకాయని ప్రభుత్వ రికార్డులు చెబుతున్నాయి.ఇలా ఏపీ చరిత్రలో ఎన్నో తుఫాన్లు చూడగా, 2014లో విశాఖను అతలాకుతలం చేసిన అతిపెద్ద భీకర తుఫాన్ హుద్ హుద్. ఈ తుఫాన్ ఏర్పడిన సమయంలోనూ చంద్రబాబు సీఎంగా ఉన్నారు. ఆ తుఫాన్ ధాటికి ఏకంగా రూ.21,908 కోట్ల నష్టం వాటిల్లింది. రాష్ట్రంలో అత్యధిక నష్టం వాటిల్లిన తుఫాను హుదు హుద్ గానే ఇప్పటికీ చెబుతున్నారు. అయితే ఇప్పుడు ఏర్పడిన మొంథా తుఫాన్ కూడా హుద్ హుద్ స్థాయిలోనే ప్రభావం చూపుతుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తుఫాను కారణంగా వంద నుంచి 120 కి.మీ. స్పీడుతో గాలులు వీచే అవకాశం ఉందంటున్నారు. దీనివల్ల కొబ్బరి, అరటి తోటలతోపాటు విద్యుత్ సరఫరాపై ప్రభావం చూపే అవకాశం ఉందని భయపడుతున్నారు.

## విజయవాడ నగరంలో సుమారు 162 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం

**ప్రజలు అత్యవసర సేవల కోసం తప్ప బయటకు రావద్దు**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ షా ఆదేశాల మేరకు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. సోమవారం నాడు ప్రకటన విడుదల చేసిన ప్రకటన లో మొంథ తుఫాను ప్రభావం రేపు 28 అక్టోబర్ న జిల్లాలో, ముఖ్యంగా లివిజయవాడ నగరంలో, సుమారు లి162 మిల్లీమీటర్ల భారీ వర్షపాతంలి కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసినందున, జాగ్రత్త చర్యలలో భాగంగా ప్రజలందరూ లితమ ఇళ్లలోనే ఉండాలనిలి విజ్ఞప్తి చేయారు. అన్ని లిదుకాణాలు మరియు వాణిజ్య సంస్థలు మూసివేయాలి. ప్రజల సురక్షితార్థం ఈ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రజలు అత్యవసర సేవల కోసం మాత్రమే లి(ఆరోగ్య సేవలు, ఆహార సేవలు మొదలైనవి)బయటకు రావాలని, మెడికల్ షాపులు, కూరగాయలు/పాలు విక్రయ కేంద్రాలు వంటి అవసరమైన సేవా కేంద్రాలు మాత్రమే తెరిచి ఉండాలని, అనవసర ట్రాఫిక్ మరియు రద్దీని నివారించాలని అన్నారు. అవసరంలేని ప్రయాణాలు, షాపింగ్, వినోదం, ఉదయపు నడకలు, పార్కుల సందర్శనలు మొదలైనవి పూర్తిగా నివారించాలని ప్రజలని కోరారు ప్రజలందరూ ఈ హెచ్చరికను గౌరవించి, ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని - సురక్షితంగా ఉండాలని అన్నారు. విజ్ఞప్తి చేసారు. .లిఅత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్: డిస్ట్రిక్ట్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్: లి9154970454లి మరియు విఎంసి కంట్రోల్ రూము: 0866 2424172, 0866 2422515, 0866 2427485 ఈ ఫోన్ నెంబర్లు ద్వారా సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు.

## మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయొద్దు



**తోట్లవల్లూరు, అక్టోబర్ 27 (వార్తా ప్రభ):**ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయొద్దని వైఎస్ఆర్సిపి తోట్లవల్లూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు చింత శ్రీనివాస్(రాజా)డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం నిరసిస్తూ వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమం మండల కేంద్రమైన తోట్లవల్లూరులో సోమవారం జరిగింది. పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అదేశాలతో బస్టాండ్ సెంటర్, బాబు జగజ్జీవన్ రావు నగర్లో నాయకులు కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య,విద్యను ప్రైవేటుపరం చేయటం వల్ల ప్రజలకు తీరని నష్టం వాటిల్లుతుందన్నారు. భవిష్యత్ తరాలు అనేక ఏళ్లపాటు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం పొంచి ఉందని పేర్కొన్నారు.ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేసి తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ఈడుపుగంటి రూబెన్,నాని ఈడ్పుగంటి శ్రీను, కిలారం గంగాధరరావు, ఆసిఫ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం ఆధ్యాత్మికతకి ప్రత్యేకం

● శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకోవడం అదృష్టమే ● హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపైకార్తిక సోమవారం సందర్భంగా శ్రీ బెజవాడ కనకదుర్గమ్మను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్. సోమవారం ఉదయం దర్శించుకున్నారు. కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని, ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ సోమవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) సీనా నాయక్, అర్చకులు ఆలయ మర్యాదలతో న్యాయమూర్తికి స్వాగతం పలికారు.జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ అమ్మవారిని మరియు శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఈఓ సీనా నాయక్ ఆయనకు ప్రసాదం మరియు శేషవస్త్రాన్ని అందజేశారు. కార్తిక మాసంలో భాగంగా నిర్వహించే దీపారాధన కార్యక్రమంలో భాగంగా కార్తిక దీపాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ మాట్లాడుతూ, కార్తిక మాసంలో అమ్మవారిని మరియు స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ఈ మాసం ఆధ్యాత్మికంగా చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఈఓ సీనా నాయక్ గౌరవ జడ్జి తో సంభాషిస్తూ కార్తీక మాసంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ఏర్పాట్లు చేశామని, కార్తీక పౌర్ణమి సందర్భంగా రానున్న రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో....... ఆరవ రోజు కార్తీక మాస తొలి సోమవారం అన్న ప్రసాద వితరణ





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో కార్తీకమాసం ఆరవ రోజు స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో పంచామృత అభిషేకాలు నిర్వహ ఇచ్చినట్టు ఆలయ అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యేశ్వర శాస్త్రి, సహా అర్చకులు చింతలపాటి నాగ వెంకట పవన్ కుమార్ శర్మ లు తెలిపారు, భీముని వారి పేట మిల్క్ ప్రాజెక్ట్ ఎదురుగా వేంచేసి ఉన్న శ్రీ విజయ దుర్గా రామలింగేశ్వర పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో అభిషేకా లు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేకువ జాము నుండి నుండి స్వామివారికి వివిధ రకాల పండ్ల రసాలతో ఉదయం 5 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు అభిషేకాలు జరిగాయని ఈ సందర్భంగా వారు తెలిపారు , కార్తీక మొదటి సోమవారం మధ్యాహ్నం సమయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు, నిత్యం ప్రతిరోజు సాయంకాల ప్రదోషకాలంలో ఆకాశదీప కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు, స్వామివారికి నిత్యం కైంకర్యాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని అన్నారు, ప్రతిరోజు ఒక్కో ద్రవ్యముతో స్వామివారికి అభిషేకాలు నిర్వహిస్తూ దాని యొక్క తాత్పర్యాన్ని భక్తులకు వివరించడం జరుగుతుందని వారు తెలిపారు, , భక్తులు ప్రతిరోజూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు తీర్థప్రసాదాలను స్వీకరించవలసిందిగా కోరుచున్నామని అన్నారు, ,ఈ కార్యక్రమానిర్వహణ ఆలయ కమిటీ వారి పర్యవేక్షణలో జరుగుతుందని తెలిపారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాలు చిట్టా మాజీ మంత్రి వెలంపల్లికి అందజేత



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా 54వ డివిజన్లో సేకరించిన 4500 సంతకాల పత్రాలను పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జ్ వెల్లంపల్లి శ్రీనివాసరావు కి సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ వైసీపీ వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్‌హుసేన్ భాషా(భాషి) బి వి రాజు రమేష్. ఎస్డీ అతీక్,షేక్ అహ్మద్,షేక్ నజీరుద్దీన్,యూనిస్ ,సల్మా,వాసా బాబూ,పి శీను.అన్సర్ బేగ్,సునీల్, అహ్మద్ , ఎస్కెసలీం, ఎస్ డి అంజాద్, తదితరులు పాల్గొన్నారు. మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి సంతకాల సేకరణలో4 వేల 5 వందల మంది సంతకాలను సేకరించి మాజీ మంత్రి వెలంపల్లికి వివరించారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని, వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయం నందు సోమవారం నాడు మాజీ మంత్రి, విజయవాడ పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ని 54వ డివిజన్ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఏపీలోని మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 54వ డివిజన్ లోని ప్రజల వద్ద నుంచి సేకరించిన 4 వేల 5 వందల మంది సంతకాల పత్రాలను అందజేయగా ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి మాట్లాడుతూ వైసిపి అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి ఆధ్వర్యంలో పశ్చిమ లోని ప్రతి డివిజన్ లలో ఎపి లోని మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉదృతంగా ప్రజల వద్ద నుంచి సంతకాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఇలా సేకరించిన పత్రాలను జిల్లా పార్టీ కార్యాలయాల ద్వారా కేంద్ర పార్టీ కార్యాలయానికి తరలించి అనంతరం గవర్నర్ని కలిసి కోటి సంతకాల పాత్రలను అందజేసి నివేదించడం జరుగుతుందన్నారు. మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణను ప్రజలు తీవరంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. సొంత వ్యక్తుల లాభాపేక్ష కోసమే ప్రభుత్వ మెడికల్ కాలేజ్ లను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందన్నారు. మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ చేయడం వల్ల పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం దొరకదన్నారు. మెడికల్ కాలేజ్ ల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని మార్చుకునేంతవరకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు

## తుఫాను బాధితులకు అందుబాటులో పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది

**అన్ని రకాలుగా ఆదుకోడానికి రంగం సిద్ధం**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పచ్చిమ నియోజకవర్గంలో పశ్చిమ తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తుఫాను బాధితులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉండేందుకు రంగం సిద్ధమైంది. సోమవారం తూఫాన్ ప్రభావం ప్రారంభమై 29 వ తారీకు వరకు ఉందని అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున అధికారులు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే ఇలాంటి పరిస్థితుల్లో పశ్చిమ కొండ ప్రాంతాలు లో వుండే ప్రజలు వర్షపు నీరు ప్రభావితం వల్ల ఇబ్బందులు ఎదురవ్వడం మాములే ప్రమాదకర ఇళ్ళని పరిశీలించి ముందు జాగ్రత్తగా పునసారకేంద్రంలో వుండలని ప్రజలకు ముందస్తు జాగ్రత్తలు చర్యలు తహసీల్దార్ ఇంతియాజ్ పాషా చేపట్టారు. లేబర్ కాలనీ మజీద్ రోడ్డులో పరిశీలించిన విజయవాడ సబ్ కలెక్టర్ కావూరి చైతన్య %డ% పశ్చిమ తహశీల్దార్ షేక్ ఇంతియాజ్ పాషా లు స్వయంగా రంగంలోకి దిగారు.విజయవాడ వెస్ట్ తహసీల్దార్ కార్యాలయం ద్వారా మొందా తుఫాన్ నేపథ్యం లో అన్ని శాఖల అధికారులు అప్రమత్తమగా ఉండాలని విజయవాడ వెస్ట్ తాజాసీల్దార్ ఇంతియాజ్ పాషా ఆదేశించారు. తుఫాన్ ముందస్తు సహాయక చర్యలు పై డిప్యూటీ తహసీల్దార్ రిపకా రాణి, విజయలక్ష్మి ఆర్ ఐ, వి ఆర్ ఓ లు సంబంధిత సిబ్బంది తొ ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారు. తుఫాన్ పై ప్రజలని అప్రమత్తంగా వుండే విధముగా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ తుఫాన్ 28న సాయంత్రం కాకినాడ సమీపం లొ తీరందాట వచ్చని, అత్యవసర పరిస్థితులలో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ లు 112, 1070, 18004250101 కాల్ చేయాలని తహసీల్దార్ ఎస్ కే ఇంతియాజ్ పాషా పిలుపునిచ్చారు.

## కొండ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి - ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి అధికారులకు, సుజనా మిత్ర కోఆర్డినేటర్లకు, కూటమినేతలకు ఆదేశాలు జారీ చేశారు..పశ్చిమనియోజకవర్గంలో కొండ ప్రాంతం ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రమాదం సంభవించే ప్రాంతంలో ఉన్న వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు.ఎమ్మెల్యే ఆదేశాలతో కూటమి నేతలు, సుజనామిత్ర కోఆర్డినేటర్లు కొండ ప్రాంతాలలో తిరిగి ప్రజల్లో మొంథా తుఫాన్ పట్ల విస్తృత అవగాహన కల్పిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు..

## పునరావాస కేంద్రాలన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పునరావాస కేంద్రాలన్నీ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారము ఉదయం తన పర్యాటన లో భాగంగా కృష్ణవేణి స్కూల్ రోడ్, పటమట, విఎంసి పాఠశాల, సత్యనారాయణపురం, ఏలూరు రోడ్, వన్ టౌన్, గాంధీజీ మున్సిపల్ స్కూల్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా కృష్ణవేణి స్కూల్ రోడ్లో జరుగుతున్న అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సర్కిల్, పటమట, బెంజ్ సర్కిల్ వద్ద వర్షపు నీటి నిల్వలు ఉండకుండా శాశ్వత పరిష్కారం లో భాగంగా నిర్మిస్తున్న అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మొంథ తుఫాను నేపథ్యంలో విజయవాడ నగర నేపథ్యంలోపాలక సంస్థలు ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అందులో భాగంగా పటమట లోని వి ఎం సి స్కూల్, సత్యనారాయణపురం ఏకేటిపి స్కూల్ మరియు వన్ టౌన్ గాంధీజీ మున్సిపల్ హై స్కూల్ లో పునరావాస కేంద్రాలు పరిశీలించారు. పునరావస కేంద్రాలలో ఎటువంటి లోపం ఉండరాదని, అక్కడ వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, వారందరికీ సమయానికి ఆహారం అందేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి గాంధీజీ మున్సిపల్ స్కూల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. అన్న కాంటీన్ లో వచ్చే ప్రజలతో మాట్లాడి అన్న క్యాంటీన్లో ఉన్న వసతులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో త్రాగు నీరు, వాడుకనీరు సరఫరాలో అంతరాయంలో ఉండ రాదని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కే సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్లు కే షమ్మీ, కే ప్రభుదాస్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జె శ్రీనివాస్, ఏ శ్రీనివాసరెడ్డి, జీ. సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## మొంతా తుఫాన్ నేపథ్యంలో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్

**సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపిన మున్సిపల్ చైర్మన్**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):**తుఫాన్ ప్రభావంతో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో వర్షం నీరు నిల్వ ఉండకుండా పారిశుధ్యం పై సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు. మొంతా తుఫాన్ నేపథ్యంలో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అందరికీ అందుబాటులో ఉండాలని ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని ప్రజా ప్రతినిధులకు సూచించారు ఎమ్మెల్యే.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొండపల్లి వార్డులలో పర్యటించారు చిట్టిబాబు. డ్రైనేజీలు పొంగే అవకాశం ఉందో ఆయా డ్రైనేజీల పూడికలు తీయించారు.తుఫాన్ నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వెస్ట్ ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ వద్ద, కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు.ఈ కార్యక్రమం లో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, కౌన్సిలర్ లు గోపాల రావు, విజయ లక్ష్మి,రావి ఫణి,కొత్తపల్లి ప్రకాష్,ఏఈ మౌస్మీ గనియా, మునిసిపాలిటీ సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సహాయక చర్యల్లో అధికారులు.

**మచిలీపట్నం అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి):**మొంథా తుఫాను ప్రభావం కృష్ణాజిల్లా పై ప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకూడదన్న పట్టుదలతో అధికారులను సిబ్బందిని అప్రమత్తం చేశారు. రెవెన్యూ, పోలీస్ శాఖకు చెందిన అధికారులు సిబ్బంది ఎవరు ఎక్కడ ఏ ఏ పనులు చేయాలో నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఉదయం నుండి జిల్లా కలెక్టర్ బాలాజీ ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పలు మండలాలలో స్వయంగా పర్యటించి అధికారులను, ప్రజలను కలిశారు. వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే చేపట్టవలసిన వాటిపై ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ఆయా మండలాల్లో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా నిత్యవసరాలు, మందులు, రవాణా తదితర వాటిపై దృష్టి పెట్టి సిద్ధం చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ ఉద్యోగులకు ఎట్టి పరిస్థితుల సెలవులు ఇవ్వద్దని హెచ్చరించారు. ముఖ్యంగా నిత్యవసర సరుకులు వస్తువుల ధరలు పెరగకుండా చూడాలన్నారు. వ్యాపారస్తులు బ్లాక్ మార్కెటింగ్ చేసిన



అధిక ధరలో నిత్యవసరాలు విక్రయించిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా కలెక్టర్ బాలాజీ తుఫాన్ ప్రభావానికి రెండు రోజులు ముందుగానే ప్రజలను అప్రమత్తంగా ఉండాలని,తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సందేశం ఇవ్వడంతో ప్రజలు ఎవరికి వారు స్వచ్ఛందంగానే పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జిల్లా పంచాయతీ అధికారిని డాక్టర్ జే. అరుణ పలు పంచాయతీలలో తిరిగి కార్యదర్శులను అప్రమత్తం చేశారు. తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని గ్రామాలలో ప్రజలను నేరుగా కలుసుకొని వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు. ముఖ్యంగా అంటూ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యం పై శ్రద్ధ చూపాలని తెలిపారు. పూరి గుడిసెల్లో ఉన్న వారిని రోడ్డు పక్కన గుడారాలు వేసుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. సచివాలయ సిబ్బంది వీఆర్వో ఇబ్బంది అందుబాటులో ఉండి సహాయం చేయడానికి ముందు ఉండాలని అరుణ అన్నారు. సహాయ చర్యలు అధికారులు అందరూ తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ క్రింది ఉద్యోగస్తులను భాగస్వాములు చేసి ఆస్తి ప్రాణ నష్టాలు జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు.

## తుఫాన్ ప్రత్యేక అధికారిని కి స్వాగతం పలికిన కలెక్టర్ డీకే బాలాజీ.



**మచిలీపట్నం అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథ తుఫాను సహాయ చర్యలను పర్యవేక్షించేందుకు గాను జిల్లాకు నియమితులైన ప్రత్యేక ఐఏఎస్ అధికారిని ఆమ్రపాలికు కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మొక్క అందించే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావంను కలెక్టర్ ప్రత్యేక అధికారికి వివరించారు. జాయింట్ కలెక్టర్ నవీన్, జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు కలెక్టరేట్ నందు కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో ప్రత్యేక అధికారి ఆమ్రపాలి సమావేశమై వర్షాభావ పరిస్థితులు, జిల్లాలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలు వివరాలు, పరిస్థితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెవెన్యూ అధికారులతో కలిసి గరాల దిబ్బ, మంగినపూడి పునరావాస కేంద్రాలను సందర్శించారు.

## దోనబండ క్వారీ ప్రమాదంలో కార్మికుడి మృతి

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 26(వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని దొనబండ క్వారీ లో కొండపై పనిచేస్తుండగా జారీ పడిపోయిన వ్యక్తి మృతి చెందాడు. సేకరించిన సమాచారం మేరకు ..ఆర్ పి ఆర్ క్వారీలో పనిచేసే ఉప్పుతల కృష్ణ(25) కొండపైన బ్లాస్టింగ్ డ్రిల్లింగ్ చేస్తుండగా జారిపడి తీవ్ర గాయాల పాలయ్యాడు. హుటాహుటిన సమీపంలోని ప్రైవేటు హాస్పిటల్ కి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఎలాంటి భద్రత ప్రమాణాలు లేకుండా ప్రమాదం అంచున పనిచేయడంతో ప్రమాదం జరిగి కార్మికులు మృతి చెందినట్లు సమాచారం. గతంలో పలుమార్లు క్వారీ యాజమాన్యుల నిర్లక్ష్యం, ప్రమాదాల జరిగి కార్మికులు మృతి చెందిన సంఘటనలో ఉన్నాయి. సంఘటన జరిగినప్పుడు సంబంధిత అధికారులు అప్పటికప్పుడు హడావుడి చేయడం తర్వాత చూసి చూడనట్లు వదిలేయడంతో ప్రాణాలు పోతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకొని భద్రతా ప్రమాణాలు పాటించేలాగా క్వారీ యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని కార్మిక సంఘాల విజ్ఞప్తి చేస్తున్నాయి.

**క్వారీ యాజమాన్యం నిర్లక్ష్యానికి మరో కార్మికుడు బలి** ఎలాంటి భద్రతా ప్రమాణాలు పాటించకుండా కార్మికులను పనిచేస్తున్న యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలైందని ఎన్టీఆర్ జిల్లా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సభ్యులు ఆరోపించారు. మృతి చెందిన కార్మికుడు కృష్ణకు 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి హరికృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కొప్పుల కుమార్, రవీంద్ర పాల్గొన్నారు.



## తుఫాను నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

### అధికారులకు జాయింట్ కలెక్టర్ ఇలాఖియా సూచన



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):** మొంతా తుఫాను నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు జాయింట్ కలెక్టర్ ఇలాఖియా. సోమవారం నాడు ఇబ్రహీంపట్నం మరియు కొండపల్లి లో పర్యటించారు.కొండ ప్రాంతాలను పరిశీలించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధిక వర్షపాతం జరిగితే కొండ రాళ్ళు జారే ప్రమాదం ఉందని, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కొండపల్లి బాలిక ఉన్నత పాఠశాల వద్ద మరియు ఇబ్రహీంపట్నం ట్రక్ టెర్మినల్ వద్ద ఏర్పాటు చేసిన తుఫాను పునరావస కేంద్రాలను పరిశీలించారు. పునరావాస కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ రమ్య కీర్తన, ఏఈ మౌస్మి గనియా పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం!

### నమ్మి భాను ప్రకాష్ యాదవ్




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్ చిట్టినగర్ లో వారి కార్యాలయంలో జరిగిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ! తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం సూచనలతో, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ (చిన్ని) ఆదేశాలతో రాష్ట్ర పార్టీ తలపెట్టిన కల్తీ మద్యపాన నివారణ కొరకు మద్యం ప్రియులకు అవగాహన కల్పించుటకు సోమవారం నుంచి వారం రోజులు పాటు ప్రజా భద్రత ప్రచారము కార్యక్రమం నగరంలో నిర్వహిస్తున్నామన్నారు ఈ ప్రచారంలో వైన్ షాప్ లను సందర్శించి వినియోగదారులకు మద్యం బాటిళ్ల క్యూ ఆర్ ధృవీకరణ కోసం ఏ పి ఎక్సైజ్ సురక్ష (ఎ పి ఈ ఎస్ ఏ ) మొబైల్ యాప్ను ఉపయోగించేలా అవగాహన నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ కాలంలో దోచుకొని దాచుకోవడానికి చేసిన ఎన్నో అవినీతి అక్రమార్గాల్లో ప్రధాన వనరుగా పేద ప్రజలు తాగే మద్యాన్ని నాసిరకం తో పాటు వారి జోబులు నింపుకోవడానికి విద్యావంతులే కాకుండా దాదాపుగా ప్రతి ఒక్కరు అలవాటు పడుతున్న యూపీఐ పేమెంట్స్ ని కూడా అనుమతి చలేదని అలాగే నాసిరకం కల్తీ మద్యం వల్ల గత ప్రభుత్వంలో లక్ష మంది పైచీలుగా అనారోగ్య పాలు కాగా దాదాపుగా 40 వేల మంది మరణించారన్నారు! ఈ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందించడంతోపాటు ప్రజా ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని నాసిరకం మరియు కల్తీ మద్యాన్ని పూర్తిగా అరికట్టే లక్ష్యంలో ప్రతి మద్యం బాటిల్ మీద క్యూ ఆర్ కోడిని రూపొందించి ఏపీ ఎక్సైజ్ సురక్ష పేరుతో మొబైల్ యాప్ ని రూపొందించారన్నారు! మద్యం అలవాటు ఉన్న ప్రతి ఒక్కరు మీ ఆరోగ్యంతో పాటు రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని పారదోలడానికి మీ వంతు బాధ్యతగా ప్రభుత్వం అతి సులువుగా అందరికీ అర్థమయ్యే విధంగా రూపొందించిన సురక్ష యాప్ ను మీ స్మార్ట్ ఫోన్ లో ఇన్స్టాల్ చేసుకుని మీరు మద్యం కొనేటప్పుడు మూతపైన ఉన్న కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా ఆ బాటిల్ తయారు డిస్ట్రిబ్యూటర్, మీరు కొన్న షాపు పేరుతో సహా పూర్తి వివరాలు అందుతాయని! వివరాలు చూపని యెడల అది కల్తీ మద్యంగా భావించి ఎక్సైంజి శాఖకు ఫిర్యాదు చేయవచ్చు అన్న విషయాన్ని తెలియజేస్తామన్నారు

## విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ ను అభినందించిన ఎమ్మెల్యే



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 27( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు మండలానికి చెందిన ప్రస్తుత జనసేన పార్టీ పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న తునికిపాటి శివ విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పెనుగంచిప్రోలు గ్రామంలోని ఆర్కే ఫంక్షన్ హాల్‌లో శివ ని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివ కూటమి పార్టీలో చురుకైన నాయకుడిగా ప్రజా సేవలో ముందుండి పనిచేస్తున్నారన్నారు. ఈ నియామకం ఆయన సేవలకులభించిన గౌరవమని పేర్కొన్నారు. భవిష్యత్తులో శివ మరింత ఉన్నత స్థాయిలో ప్రజాసేవ చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, లగడపాటి ప్రవీణ్, జిల్లేపల్లి సుదీర్ బాబు, కొలిపాక బ్రాహ్మం, గుగులోత్ రమేష్, కనపర్తి శ్రీను, తాటి పూడి సత్యం, కాసాని శ్రీను, నీటి సంఘం అధ్యక్షులు యలమందల నరసింహారావు మరియు గ్రామ కూటమీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమిత్ర పథకాన్ని పునరుద్ధరించండి బాబూ....

### జూనియర్ న్యాయవాదులకు చేయూత నివ్వండి..
### ఏపీ న్యాయవాదుల ఫెడరేషన్ కన్వీనర్ ఎకె భాషా డిమాండ్



**విజయవాడ అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన "లా నేస్తం" పథకాన్ని 5 వేల నుండి 10 వేలకు పెంచుతామని ఎన్నికల వాగ్దానంలో ప్రకటించిన సియం చంద్రబాబు అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినా ఇంతవరకు అమలుచేయలేదని ఏపీ న్యాయవాదుల ఫెడరేషన్ కన్వీనర్, బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎకె బాషా డిమాండ్ చేశారు. సోమవారం విజయవాడ బార్ అసోసియేషన్ హాలులో జరిగిన కార్యక్రమంలో బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా, జిల్లా బార్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా వున్న ఎకె బాషాను రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షునిగా, పిచ్చుక శ్రీనివాస్ ఎపి ఫెడరేషన్ మానవ హక్కుల కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికయిన సందర్భంగా న్యాయవాది సాయిరామ్ ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులు వారిరువురిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఫెడరేషన్ మూడు తీర్మానాలను చేసిందన్నారు. గత ప్రభుత్వం జూనియర్ న్యాయవాదులకు నెలకు 5 వేలు చొప్పున లా నేస్తం పథకం అమలు చేసింది. 2024 ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు జూనియర్ న్యాయవాదులకు 5 వేలు నుంచి 10 వేలకు పెంచుతూ న్యాయ మిత్ర పేరుతో జీవో ఇచ్చారు కానీ సంవత్సర కాలం దాటినా ఇంతవరకు అమలు చేయలేదన్నారు. అలాగే మరణించిన న్యాయవాదులకు మ్యాచింగ్ ఫండ్ ఇస్తామని చేసిన వాగ్దానం ప్రకారం జీవో కూడా అమలు చేయాలని కోరారు.. కర్నూలు హైకోర్టు బెంచ్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని, సుప్రీం కోర్టు బెంచ్ దక్షిణ భారతదేశంలో పెట్టాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు బెంచ్ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. న్యాయస్థానాల్లో అవినీతి లేకుండా న్యాయవాదులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలకు సత్వర న్యాయం కోసం మావంతు కృషి చేస్తామని హామీఇచ్చారు. ప్రస్తుతం తుఫాన్ ప్రభావం వల్ల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ తరపున కోరారు. మా వంతుగా సహాయక కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని తెలిపారు. మానవ హక్కుల కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికైన పిచ్చుక శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, ప్రజల హక్కుల కోసం పోరాడే న్యాయవాదులపై నిర్బంధం పెరుగుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని బార్ అసోసియేషన్లను కలుపుకుని మానవ హక్కుల కమిటీ పని చేస్తుందని అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలపై జరుగుతున్న దాడులను నిరోధించాలని, రాజ్యాంగ పరమైన ఉల్లంఘన జరిగితే.. మా కమిటీ ముందు ఉంటుందని హామీఇచ్చారు. త్వరలోనే కార్యాచరణ రూపొందించి మా కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో చలసాని అజయ్‌కుమార్, లంకా రామ్మోహనరావు, మట్టా జయకర్, పూర్ణచంద్రరావు, ఖాదర్ మొహిద్దీన్, గవర్నింగ్ బాడీసభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## మంగినపూడి బీచ్ ను సందర్శించిన ప్రత్యేక అధికారి ఆమ్రపాలి



**మచిలీపట్నం అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తుఫాన్ ప్రభావం తీవ్రత నేపథ్యంలో ఆదివారం కృష్ణాజిల్లా ప్రత్యేక అధికారి ఆమ్రపాలి మంగినపూడి బీచ్ ను సందర్శించి అక్కడి వాతావరణ పరిస్థితులను పరిశీలించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న భారత వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో ఆమె సముద్ర తీరాన్ని సందర్శించి అలలు తాకిడిని పరిశీలించారు. బీచ్ ప్రాంతంలో పర్యవేక్షణలో ఉన్న భద్రత పోలీస్ సిబ్బందితో మాట్లాడి సందర్శకులు ఎవరినీ కూడా లోపలకు అనుమతించవద్దని, నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ ,మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతి, రెవెన్యూ అధికారులు తదితరులు ప్రత్యేక అధికారి వెంట ఉన్నారు

## ఆసుపత్రి అధికారులను ఘనంగా సత్కరించిన బీసీ సంఘం నాయకులు.



**మచిలీపట్నం అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆశాలత,డిప్యూటీ సూపరింటెండెంట్ భానుమూర్తి, ఆర్.ఎం.ఓ నిరంజన్ లను కృష్ణాజిల్లా బీ.సీ సంక్షేమ సంఘం నాయకులు సోమవారం ఘనంగా సత్కరించారు. గతంలో బీ.సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం ఎం.ఆర్.ఐ స్కానింగ్ విభాగంలో రోగి రోగికి వ్యత్యాసం చూపిస్తూ ధరలు వసూలు చేయడం, నగదు జమ చేయించుకుని రసీదులు ఇవ్వకపోవడం,బ్లడ్ శాంపిల్ కలెక్షన్ కు టోర్నీ కిట్లు వాడకపోవడం వంటి సమస్యలపై డిప్యూటీ సూపరింటెండెంట్, ఆర్.ఎం.ఓ లకు వినతి పత్రం సమర్పించారు. పైన తెలిపిన సమస్యలపై సత్వర చర్యల్లో భాగంగా వెంటనే ఎం.ఆర్.ఐ స్కానింగ్ ధరలు పట్టికను సంబంధిత విభాగం వద్ద ఏర్పాటు చేశారు. నగదు జమకు రసీదులు ఇవ్వడం, రక్త సేకరణకు టోర్నీ కిట్లను అందజేయడం వంటి చర్యలను సత్వరమే సమస్యలను పరిష్కరించినందుకు సుబ్రమణ్యం కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సూపర్ ఇంటెండెంట్,డిప్యూటీ సూపర్ ఇంటెండెంట్, ఆర్. ఎం.ఓ లను పుష్ప గుచ్చాలు, దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జన్ను గోవిందు, భోగి రెడ్డి సుభాని, నిక్కు రాధాకృష్ణ, ధనికొండ చిన్ని, ఎం. రామరాజు, ఎం.గోపి, రత్తయ్య తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో మొంధా తుఫాన్ కు ముందస్తు చర్యలు



**రెడ్డిగూడెం అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రెడ్డిగూడెం గ్రామపంచాయతీ నందు మొంథా తుఫాన్ ముందస్తు చర్యలుమండల కేంద్రమైన రెడ్డిగూడెం గ్రామపంచాయతీ నందు గత సంవత్సరం వరదల అనుభవాల దృష్ట్యా ఇళ్లల్లోకి వరద నీరు చేరకుండా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోతుల వాగు నందు జంగిల్ క్లియరెన్స్ మరియు పూడికతీత తీయించడమైనది. అదేవిధంగా గ్రామంలో ప్రజలందరికీ తుఫాను సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై మైకు ద్వారా తెలియజేయడమైనది. తుఫానుపై రైతులకు అవగాహన మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం నందు శానిటేషన్ మరియు వైద్య ఆరోగ్య శాఖ వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయించడమైనది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీమతి మల్లాది రాణి ఉప సర్పంచ్ కొండపల్లి వెంకటేశ్వరరావు, మండల స్పెషల్ ఆఫీసర్ బాలాజీ కుమార్ , తిరువూరు డివిజనల్ డెవలప్మెంట్ అధికారిణి ఏ వెంకటరమణ తహశీల్దార్ సుశీల , ఎంపీడీవో టీ కేవీ రమణ డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ , ఆర్ ఐ గంధం పుల్లయ్య పంచాయతీ కార్యదర్శి రామారావు, రెడ్డిగూడెం సచివాలయం-2 పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ , పంచాయతీ సిబ్బంది,వెల్నెస్ సెంటర్ సిహెచ్ఓ రమణ , ఏఎన్ఎం సౌజన్య ,ఆశాలు వర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డ జమీలుకు మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శ





**రౌతులపూడి అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వైఎస్సార్ సీపీ యువ నాయకుడి వాసిరెడ్డి జమీలు తండ్రి వాసిరెడ్డి దేవుళ్ళు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు వైఎస్సార్ సీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమీలి కి ఫోన్ చేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండాలని సూచించారు.

# మొంథా తుఫాన్‌పై అధికారులు పర్యటన

**పునరావాస కేంద్రాలను సందర్శించిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు,ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ పేరాబత్తుల**



**కాకినాడ రూరల్,అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీతో కలిసి సందర్శించారు. ముందుగా వారు కాకినాడ రూరల్, కరప మండలంలో పగడాలపేట, ఉప్పలంక ప్రాంతంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య శిబిరం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.తదనంతరం పగడాలపేటలో పర్యటించి,పాకల్లో నివసిస్తున్న ప్రజలు తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని సూచించారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గేంతవరకు కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుఫాన్ సమయంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టామని, ప్రజల భద్రతకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, సీనియర్ నాయకులు తోట నవీన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రయాణానికి టి.జి.ఎస్.ఆర్టీసీ పెద్దపీట

# అమ్మవారి సాక్షిగా..అరచేత హారతి పట్టి.. జోగి ప్రమాణం

**నకిలీ మద్యం లో తన ప్రమేయం లేదని ప్రమాణం చేసిన జోగి**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):**నకిలీ మద్యం కేసులో తనకు ఎలాంటి ప్రమేయం లేదని... అక్రమంగా తనను ఈ కేసులో ఇరికించాలని తనని నిబద్ధత, నిజాయితీ నిరూపించుకునేందుకు విజయవాడ కనకదుర్గమ్మ సాక్షిగా ప్రమాణం చేశారు మాజీ మంత్రి జోగి రమేష్. కనకదుర్గమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దేపల్లి జనార్దన్ అనే వ్యక్తితో నాకు ఎటువంటి వ్యాపార లావాదేవీలు లేవని ప్రమాణం చేస్తున్నానని, నా మీద ఆరోపణలు చేసిన ఎవ్వరైనా అమ్మ ఎదుట ప్రమాణానికి సిద్ధమా..? అని ప్రశ్నించారు.తప్పుడు ఆరోపణలు చేసి నా వ్యక్తుత్వ హననానికి చంద్రబాబు నాయుడు, లోకేష్ కుట్రలు చేస్తున్నారని తెలిపారు.లై డిటెక్టర్ టెస్ట్ కి అయిన లేదంట నార్కో యెనాలసిస్ టెస్ట్ కి అయిన సిద్ధం..చంద్రబాబు నాయుడు, లోకేష్ , సంబంధిత మంత్రి సిద్ధమా..? అన్నారు.ఈ కార్యక్రమంలో జోగి రమేష్ కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## వీరవల్లి పోలీసు స్టేషన్ పరిధి లో గ్రామాల ప్రజలకు పోలీసువారి విజ్ఞప్తి





**హనుమాన్ జంక్షన్,27 అక్టోబర్ (వార్తాప్రభ)** మొంథా తుఫాను నేపథ్యంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున, ప్రమాదాలు నివారించే చర్యలలో భాగంగా మీరు వివిధ సందర్భాల్లో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను, హోర్డింగులను తొలగించవలసిందిగా అలానే బలహీనమైన నిర్మాణాల్లో నివాసం ఉంటున్న వాళ్లు, చేరువులు పరిసరా ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలను ప్రభుత్వ శాఖల సూచనలకు అనుగుణంగా తక్షణమే అక్కడి నుండి ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారి సునీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# బోర్వంచ గ్రామంలో అక్రమంగా మట్టి తొలకాలు.

**ఆదివారం, పండుగ సెలవు వస్తే మట్టి మాఫియాకు పండుగే...**

**రాత్రి 10 గంటల దాటితే ఇక అంతే సంగతి...**



**నూజివీడు:అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూజివీడు మండలంలోని బోర్వంచ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు. ఒకవైపు అధికారులు తుఫాన్ సహాయక చర్యల్లో ఉండగా, అక్రమార్కులు మాత్రం తమ పని తాము చేసుకుపోతున్నారు. ఫోటోలు తీస్తున్న మీడియా ప్రతినిధులను మా గ్రామంలోని ఇళ్లకు మేము మట్టి తోలుకోవడానికి మాకు పర్మిషన్ ఎందుకు తీసుకోవాలి? మీరు ఫోటోలు తీసుకుని అధికారులకు చెబితే మాత్రం మేము మట్టి తొలకాలు ఆపాలా? అంటూ ప్రశ్నించడం కొసమెరుపు. నూజివీడు నియోజకవర్గంలో ఆదివారం, పండుగ సెలవలు వచ్చాయంటే పండుగే... అనుమతులు లేకుండా మట్టిని తరలించి, సొమ్ము చేసుకోవడానికి మట్టి మాఫియాకు ఒక వరంగా చెప్పవచ్చు. రాత్రి 10 గంటలు దాటితే వారికి సంబరమే... ఎందుకంటే ఆ సమయంలో అధికారులు ఎవ్వరు అందుబాటులో ఉండరు కాబట్టి వారు ఇష్టం వచ్చిన చోట జేసీబీ, ట్రాక్టర్లతో విచ్చలవిడిగా మట్టిని తరలిస్తున్నారు. అక్రమ మట్టి తొలకాలు జరుపుతున్న వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు మట్టి తొలకాలకు వినియోగించిన వాహనాలను సీజ్ చెయ్యకుండా అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమే మట్టి మాఫియా రెచ్చిపోవడానికి ప్రధాన కారణం. ఇకపై మట్టి, గ్రావెల్ అక్రమంగా తరలిపోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మండలి వెంకటకృష్ణారావు విగ్రహానికి నివాళులర్పించిన ఎస్టీ సంఘాలు



**కోడూరు,అక్టోబర్ 27 (వార్తా ప్రభ) :**జనసేన కోడూరు మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్విరామంగా కొనసాగుతున్న మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల్లో భాగంగా సోమవారం కోడూరు ప్రధాన సెంటర్లో గల వెంకటకృష్ణారావు విగ్రహానికి కోడూరు మండలం ఎస్టీ సంఘాల నేతలు పూలమాలలు వేసి జోహార్ మండలి వెంకటకృష్ణారావు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు పిఎసిఎస్ అధ్యక్షులు పూతబోయిన కరుణ కుమార్, ముద్దినేని చందర్రావు, కాగిత రామారావు, బచ్చు పూర్ణచంద్రరావు, సనక జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్ర్రాల్లో చక్కటి ఆహారం అందిస్తున్న కూటమి ప్రభుత్వం

***మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు***



**కోడూరు,అక్టోబర్ 27(వార్తా ప్రభ) :**తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన పునరవస కేంద్రాలలో కూటమి ప్రభుత్వం చక్కటి ఆహారాన్ని పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు అందిస్తుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. సోమవారం సాయంత్రం స్వతంత్రపురంలోని పునరవాస కేంద్రంలో ఉంటున్న బాధితులకు ఆహారాన్ని టీడీపీ నేతలువడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం సూచనలను పాటించాలని, అందరికి కూడా అన్ని రకాల సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మందపాకల, కోడూరు నీటి సంఘం అధ్యక్షులు అప్పికట్ల రవీంద్రబాబు, బోలిశెట్టి వెంకటేష్,పూత బోయిన శ్రీనివాసరావు, కాగిత శివప్రసాద్, పిల్లి మల్లికార్జునరావు, కొక్కిలి గడ్డ జాన్ విల్సన్, తాత పోతురాజు, వీరంకి వెంకటేశ్వరరావు, బొడ్డు వెంకన్న కోట రత్నాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా భక్తిశ్రద్ధలతో "చట్ పూజ"

**నల్ల గండ్ల చెరువు కట్ట పై కార్పొరేటర్ శ్రీకాంత్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 27 (వార్తాప్రభ):**ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ఛట్ పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అత్యంత పవిత్రంగా కొలిచే గొప్ప పండుగ ఛట్ పూజ అని,బీహార్,జార్ఖండ్ మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్,ఛత్తీస్గఢ్,చండీగఢ్,గుజరాత్,రాంచీ,ఢిల్లీ,ముంబై తదితర ప్రాంతాల్లో ప్రముఖంగా కార్తీకమాసంలో జరుపుకునే పూజ ఛట్ పూజ.ఛట్ పూజను దళ ఛట్, ఛతి,సూర్య షష్ఠి అని కూడా అంటారు.మన ప్రాచీన పండుగల్లో ఛట్ పూజ ఒకటి. భూమ్మీద తమకు మనుగడ కల్పిస్తున్న సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటూ,ఆయురారోగ్య,ఆనందాలను ప్రసాదించమని ప్రార్థిస్తారు.సూర్యుని ఆరాధించడంవల్ల కుష్టు వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడానయమౌతాయని నమ్ముతారు. పవిత్ర నదిలో పుణ్యస్నానం చేసి నీటిలో వీలైనంత ఎక్కువసేపు నిలబడి సూర్యభగవానుని ఆరాధిస్తారు.దీపాలు వెలిగించి పండ్లు, ఫలాలు ప్రసాదంగా సమర్పిస్తారని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రి ప్రగఢ సత్యనారాయణ,విష్ణు వర్ధన్ రెడ్డి,వేణు గోపాల్ రెడ్డి,రాజేందర్, లక్ష్మణ్,సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి,అనిల్,నగేష్,శ్రీనివాస్, పింటు,రాకేష్ మరియు అజయ్ ,రాజీవ్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## శిల్పారామం లో సందర్శకులను అలరించిన "గుజరాత్ హ్యాండీ క్రాఫ్ట్స్ ఉత్సవ్"







**శేరిలింగంపల్లి,అక్టోబర్ 27 (వార్తాప్రభ)** :మాదాపూర్ లోని శిల్పారామం లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ సందర్భంగా ఏర్పాటు చేసిన గుజరాత్ రాష్ట్ర చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. మెటల్ క్రాఫ్ట్,కార్పెట్స్,చీరలు,డ్రెస్ మెటీరియల్స్ ,తోలు ఉత్పత్తులు,మొదలైనవి సందర్శకులను ఆకట్టుకుంటున్నవి.కథక్,కూచిపూడి,భరతనాట్య నృత్యప్రదర్శనాలు ఎంతగానో ఆకట్టుకున్నవి.అభివ్యక్తి కల్చరల్ ట్రస్ట్ బెంగళూరు గురు రఘునందన్ శిష్య బృందం మేధా,రింశ,స్తుతి,అనన్య లు భరతనాట్య ప్రదర్శనలో మల్లరి,నర్తన గణపతి,గోకులామ్బుది,తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.సిరి డాన్స్ అకాడమీ గురువు శిరీష పోలవరపు,సంకల్ప ఆర్ట్ అకాడమీ ఆష్నా షెఫాలీ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో నగుమోము,దశావతారం,రామాయణ శబ్దం,వినాయక కౌతం,భామాకలాపం అంశాలను మరియు కళాసిద్ధి కథక్ ఆర్ట్స్ గుర కృప మంజితా శిష్య బృందం గణేష్ వందన,గురు వందన,సరస్వతి వందన,అచ్యుతం కేశవం,తరాన, కృష్ణ లీల మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# జవహర్ నగర్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల వారోత్సవ భారీ సైకిల్ ర్యాలీ





**జవహర్ నగర్, అక్టోబర్ 27:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు జవహర్ నగర్ పోలీస్ ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సైకిల్ ర్యాలీ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి, ఫైరింగ్ కట్ట వరకు, నిర్వహించారు. పోలీస్ అమరవీరులకు, ఘనంగా నివాళులు అర్పిస్తూ నినాదాలతో కొనసాగింది.ఈ సందర్భంగా జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్య మాట్లాడుతూ, రాచకొండ కమిషనర్ ఆదేశాల మేరకు, పోలీసు అమరవీరుల వారోత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నామని, విధి నిర్వహణలో అమరులు అయినటువంటి పోలీసుల, ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ ర్యాలీలో జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సైదయ్య, ఎస్సైలు, ఇద్రిస్ అలీ, రాము నాయక్, వేణుమాధవ్, మౌనిక, జవహర్ నగర్ పోలీస్ సిబ్బంది, జవహర్ నగర్ లోని పలు స్కూల్ల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

# ప్రకృతి విపత్తుల తరుణంలో ప్రజలకు సేవలందించడం ఉద్యోగుల కర్తవ్యం....

***మొంథా తుఫాను తీవ్రత నేపథ్యంలో ప్రజలకు, అధికారులకు అండగా నిలవండి..***

***ఉద్యోగులు అధికారుల సమన్వయంతో అలుపెరగని సేవలందించండి..***

***ఏపీ ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్***



**విజయవాడ, అక్టోబర్ 27 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రకృతి విపత్తుల తరుణంలో ప్రజలకు అవసరమైన సేవలందించడం ఉద్యోగుల ప్రధాన కర్తవ్యమని, మొంథా తుఫాను తీవ్రత నేపథ్యంలో అధికారులకు అండగా నిలిచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలత్తెకుండా అలుపెరగని సేవలందించాలని ఏపిఎన్జివో రాష్ట్ర అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపినిచ్చారు .బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర తుఫానుగా మారి రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపబోతుందని ఈ తరుణంలో ప్రభుత్వ అధికారులకు, ప్రజలకు అండగా నిలిచి సేవలందించాల్సిన భాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం క్లిష్టంగా మారుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, జిల్లా కలెక్టర్లు, అధికారుల యంత్రాంగం మొత్తం తుఫాను కారణంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంటల నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని ఈ విషయంలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. ప్రతి ఒక్కరు తుఫాను ముందు జాగ్రత్త చర్యలలోను తుఫాను తీవ్రత నుండి బయటపడేవరకు జిల్లా యంత్రాంగం అప్పగించిన భాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. విధి నిర్వహణ మాత్రమే కాకుండా మానవత దృక్పదంతో ప్రజలకు సమజానికి సేవలందించాల్సిన భాధ్యతను కూడా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు సేవలందించడం ఉద్యోగ బాధ్యత తో పాటు ఏపీ ఎన్జీవో సంఘపరంగా కూడా బాధ్యత ఉందన్నారు. ప్రతి ఉద్యోగి తన పరిధిలోని అధికారుల మార్గదర్శకత్వంలో చురుకుగా పాల్గొని సహాయక చర్యల్లో భాగస్వామి కావాలని విపత్తుల సమయంలో ప్రజలకు బరోసా కల్పించేలా పనిచేయాలని విద్యాసాగర్ పిలుపునిచ్చారు.

## జూబ్లీహిల్స్ ను అభివృద్ధి పథంలో నిలిపే సత్తా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కు మాత్రమే ఉంది

**జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ నాయకులు , శ్రేణుల పిలుపు**





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 27 (వార్తాప్రభ):**జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా.. బేగంపేటలోని హోటల్ ద ప్లాజాలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రివర్గ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్,దామోదర రాజనరసింహ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితర శాసనసభ్యుల సమక్షంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో పంజాగుట్ట కార్పొరేటర్ మరియు కార్పొరేటర్లు బాబా ఫాసియుద్దీన్,సీఎన్ రెడ్డి,అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు,ఎత్తుగడలు,కార్యాచరణకు సంబంధించి సమావేశంలో చర్చించుకున్నట్లు తెలిపారు. విద్యావంతుడు,యువతలో మంచి పేరు ఉన్న వ్యక్తి,జూబ్లీహిల్స్ నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నిలబెట్టే సత్తా ఉన్న నవీన్ యాదవ్ ని గెలిపించుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.

# కార్తీకమాసం తొలి సోమవారం పూజలు



**హనుమాన్ జంక్షన్, అ క్టోబర్27 (వార్తాప్రభ)** కార్తీకమాసం తొలి సోమ వారం సందర్భంగా బాపుల పాడు మండలం వీరవల్లి గ్రామంలో స్వయంభూ గా వెలిసిన శ్రీ గంగాపార్వతీ సమేత కొండేశ్వరస్వామి దేవస్థానం భక్తులు శివనా మస్మరణతో మారుమోగింది. వేకువజా ము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శిం చుకున్నారు. మహిళలు పెద్ద ఎత్తున్న తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించారు,. అర్చకులు కుందుర్తి మురళీశర్మ ఆధ్వర్యంలో ఉదయం నుంచి స్వామి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం , క్షీరాభిషేకం పంచామృతాభిషేకాలతో స్వామి వారి ప్రత్యేక పూజ నిర్వహించారు. వీరవల్లి తో పాటు చుట్టుప్రక్కల గ్రామాలు నుంచి పెద్ద ఎత్తున్న తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు... కార్తీక మాసం పరమశివునికి అరాధిస్తే సర్వసంపదలను సమస్త శుభాలను చేకూరతాయని భక్తులు విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

## కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ ఫలించిన ఎమ్మెల్యే, ఎంపీ కృషి



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 27(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ లభించింది.అమృత్ స్టేషన్ పథకం కింద కొండపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రైల్వే శాఖ పచ్చజెండా ఊపింది. దీంతో కొండపల్లి మున్సిపాలిటీతో పాటు మైలవరం నియోజకవర్గం లో పలు గ్రామాల ప్రజలు కొండపల్లి స్టేషన్ అభివృద్ధి లేక ఎప్పటికప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) విజ్ఞప్తి మేరకు రైల్వే స్టేషన్ అభివృద్ధికి సంబంధించిన లేఖను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాస్తవ. కొండపల్లి రైల్వే స్టేషన్ లో రైళ్లు ఎక్కేందుకు, దిగేందుకు అనువుగా సరైన ప్లాట్ ఫామ్ లేకపోవటంతో ప్రయాణీకుల పడుతున్న ఇబ్బందులు తొలగించేందుకు మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సమన్వయంతో, ప్రజల విజ్ఞప్తి మేరకు ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన కృషి ఫలించింది. కొండపల్లి రైల్వే స్టేషన్ లో ప్లాట్ ఫారమ్ విస్తరణ, ఎత్తు పెంపు కోసం ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన ప్రతిపాదన కు దక్షిణ మధ్య రైల్వే అంబ్రెల్లా వర్క్స్ 2024-25లో ఆమోదం లభించింది. కొండపల్లి రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణ ఎత్తు పెంపు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ, ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు.

# ఉప్పలూరులో అన్న సమారాధన



**కంకిపాడు అక్టోబర్ 27 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండలంలోని ఉప్పులూరు గ్రామంలో శ్రీ శబరినాథ సేవా సమితి, పామర్తి వెంకటేశ్వరరావు గురుస్వామి శిష్య బృందం ఆధ్వర్యంలో శ్రీ భావనారాయణ ఆలయ సన్నిధిలో మాల ధారణ చేసిన స్వాములకు అన్న సమారాధన నిర్వహిస్తున్నారు.43 రోజులు పాటు అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్పలు, శివ, గోవింద, ఆంజనేయస్వామి, భవానీ మాల ధారణ చేసిన వారు అన్నసమారాధనలో పాల్గొని స్వీకరించాలని పేర్కొన్నారు.

# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** వాతావరణ శాఖ జిల్లాలో మొంథా తుఫాన్ వేళ హైఅలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో నియోజకవర్గ అధికార యంతాంగ్రం అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య తలెత్తిన ఫోన్‌కాల్ ద్వారా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశించారు. అమెరికా పర్యటనలో ఉండ టంతో జూమ్ కాన్ఫరెన్స్‌లో నియోజకవర్గం లోని ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలిసిన ముందస్తు జాగ్రత్తలపై చర్చించారు. పట్టణంలోని రహదారులపై నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైయినేజీల్లో నీటి ప్రవాహానికి అడ్డంకులు చర్యలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో నీట మునగకుండా వర్షపు నీరు బయటకు ప్రవహించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణం గుండా ప్రవహిస్తున్న చంద్రయ్య డ్రెయిన్ అవుట్ ఫ్లో ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. బుడమేరు వంతెన, పరివాహక ప్రాంతాల వద్ద వరద నీరు ప్రవాహానికి అడ్డంకులు లేకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వెనిగండ్ల స్పష్టం చేశారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్లో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎమ్మార్వోలు మరియు ఎంపీడీవోలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యా వికాస్ డైరెక్టర్ కొమ్మినేని.. కి అబ్దుల్ కలామ్ జాతీయ పురస్కారం -2025



**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** అబ్దుల్ కలామ్ జయంతిని పురస్కరించుకుని దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభావంతమైన వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికి సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ అసోసియేషన్ వారు ప్రధానం చేసే డా॥ ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ జాతీయ ప్రతిభా పురస్కారం -2025, ఆ సంఘ గౌరవాధ్యక్షులు ఎక్స్ ఎమ్మెల్సీ డా॥ కె.ఎస్.లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షులు డా॥ నాగయ్య, షేక్ వహీద్ హుస్సేన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అండ్ కర్నూలు వారి ఆధ్వర్యంలో గుంటూరులో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావుకి ప్రధానం చేసారు. గత ఐదు దశాబ్దాలుగా గుడివాడ పరిసర ప్రాంత ప్రజానీకానికి సుపరిచితులైన గుడ్లవల్లేరు కళాశాల కామర్స్ లెక్చరర్ ముప్పాళ్ళ సుబ్బారావు (ఎంఎస్ఆర్) గారి ఆధ్వర్యంలో గత 34 సంవత్సరాలుగా గుడివాడలో ఉన్నత విద్యా సంస్థగా భాసిల్లుతున్న విద్యావికాస్ సంస్థ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావుకి ఈ అత్యంత ప్రతిష్టాత్మకమైన డా॥ ఎ.పి.జె.అబ్దుల్ కలామ్ జాతీయ ప్రతిభా పురస్కారం దక్కడం ఎంతో ముదావహమని విద్యావికాస్ హై స్కూల్ హెడ్ మాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, ప్రైమరీ హెడ్ మాస్టర్, పి.డి.ఆశీర్వాదం లు అన్నారు. అవార్డు పొందిన సందర్భంగా విద్యావికాస్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, చిన్నారులు, వారి తల్లిదండ్రులు మరియు పుర ప్రముఖులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేసారు.

# వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి అధ్వర్యంలో 2 జతలు నేత్రాల సేకరణ..



**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** ఆదివారం మధ్యాహ్నం జనార్ధనపురం వాస్తవ్యుడు పూనూరు రాజేంద్రప్రసాద్ రెడ్డి వ॥ 80 సం వృద్ధాప్యంతో మరణించగా అదే సమయానికి గుడివాడలో ఎర్రబట్టి సెంటర్లో నివాసముంటున్న చేబ్రోలు పద్మావతి 50సం॥ అనారోగ్యంతో మరణించగా కూరాళ్ల శ్యాంసుందర్ దేశు భవాని ల ద్వారా సమాచారం అందిన వెంటనే నేత్రదాన ప్రోత్సాహకులు గాదె మోహన్ బాబు వారి కుటుంబ సభ్యుల అనుమతితో ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ టెక్నీషియన్ మహేష్ మరియు సాయి ద్వారా కార్నియాల్ సేకరించారు. ఈ సందర్భంగా గాదె మోహన్ బాబు మాట్లాడుతూ నేత్రదానం చేయటం వల్ల మరో ఇరువురికి చూపును ప్రసాదించవచ్చునని మరి ప్రతి ఒక్కరూ తమ మరణానంతరం నేత్రదానం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని చెప్పి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుర్రం మోహన్ క్లబ్ అధ్యక్షుడు శేగు వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# రోటరీ గుడివాడ వారి ఆధ్వర్యంలో పోలియో అవగాహన ర్యాలీ..




**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** శనివారం అంతర్జాతీయ పోలియో దినోత్సవం సందర్భంగా వర్షాన్ని కూడా లెక్కచేయకుండా భారీ ఎత్తున ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో గుడివాడ గురురాజు ప్రభుత్వ హోమియో కళాశాల హోమియోపతి హాస్పటల్ వైద్య విద్యార్థులు, విద్యాలయ పాఠశాల విద్యార్థులు, ఆదిత్య కాలేజీ విద్యార్థులు, సుమారు 250 మంది ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా హోమియో కళాశాల ప్రిన్సిపాల్, హోమియో హాస్పిటల్ సూపరింటెడెంట్ డా॥ టి. వి. ఎస్. ఆర్. ఎన్. జగదీశ్వర్ రావు, ఆదిత్య కాలేజ్ ప్రిన్సిపల్ ఎం.రవీంద్ర బాబు, విద్యాలయ స్కూల్ పాఠశాల బి.భాస్కరరావు లకు రోటరీ క్లబ్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేసారు. రోటరీ సభ్యులు ప్రెసిడెంట్ వై. నాగేశ్వరావు రావు, సెక్రటరీ. జి. కిరణ్ బాబు, పోలియో చైర్ కె. వెంకటేశ్వరరావు. అసిస్టెంట్ గవర్నర్ ఎం రమణమూర్తి, పాస్ట్ ప్రెసిడెంట్స్ బి శంకర్రావు వై రెడ్డియ్య చౌదరి, పి రామకృష్ణ, జి. నరేష్, జె. ఉమామహేశ్వరరావు, కట్టా శ్రీనివాసరావు, ఎస్. ఉదయ్ భాస్కర రాజు, వి.హెచ్. చౌదరి, వై. సుహాస్, ఆర్. రమేష్, జ్యోతీశ్వరరావు, నరహరిశెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడికి టౌన్ కమిటీ తో కలిసి గుడివాడ ఇంచార్జి బూరగడ్డ ఆర్థికసాయం..



**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** పట్టణంలో 36వ వార్డ్ జనసైనికుడు చందు వారి వార్డ్ కి చెందిన నాగేశ్వర రావు అనే వ్యక్తి పంచర్ షాపుతో జీవనం సాగిస్తున్నాడు. అనుకోకుండా ఇటీవల ఒక ఆక్సిడెంట్ లో తన కాలు పూర్తిగా నజ్జు అయ్యిపోవటం సర్జరీ చేయవలిసి రావటం జరిగింది. ఈ విషయం జనసైనికుడు చందు ద్వారా గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కి తెలియజేశారు. ఈ నేపథ్యంలో బూరగడ్డ శ్రీకాంత్ సోమవారం టౌన్ కమిటీ నాయకులతో కలిసి 10 వేల రూపాయలు వారి అవసరలకు ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ పరంగా వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలతో ఎప్పుడు ప్రజలకు గుడివాడ జనసేన పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కమిటీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

**తక్షణమే సురక్షిత ప్రదేశాలకు వెళ్ళాలి.. :** రాబోవు 3 రోజులలో భారీ వర్షం కారణంగా మునిసిపల్ అధికారులు కూలిపోయే పరిస్థితి లో ఉన్న ఇళ్లను గుర్తించి వెంటనే వాటిని ఖాళీ చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో స్థానిక ఏడో వ వార్డ్ లో కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లను గుర్తించి వారిని వెంటనే సురక్షిత ప్రదేశాలకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడో వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జ్ కోసూరి ఆంజనేయులు మరియు టిడిపి నాయకులు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య రక్షణపై అవగాహన తప్పనిసరి..

**● గుడివాడ వాకర్ అసోసియేషన్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం..**




**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** ప్రజల ఆరోగ్య రక్షణలో అవగాహన అత్యంత కీలకమని, సకాలంలో పరీక్షలు చేయించుకోవాలనీ ఐఎంఏ గుడివాడ శాఖ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. గుడివాడ ప్రపంచ స్ట్రోక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఎన్టీఆర్ స్టేడియం దగ్గర నుంచి నాగవరప్పాడు వంతెన వరకు ఆస్టర్ రమేష్ హాస్పిటల్ మరియు ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వాక్‌థాన్‌ను నిర్వహించారు. అనంతరం అకస్మాత్తుగా గుండె జబ్బులు వస్తే అప్పటికప్పుడు ప్రాథమిక చికిత్స ఎలా చేయాలో డాక్టర్స్ పర్యవేక్షణలో సిఆర్పి విధానాన్ని సుమారు 100 మందికి పైగా నేర్పించడం జరిగినది. 8 గంటల నుండి ఉచిత బీపీ, షుగర్, పరీక్షలు మరియు 2డిఎకో, ఇ.సి.జి తదితర పరీక్షలు నిర్వహించుచు ఆస్కార్ రమేష్ హాస్పటల్ నుండి జనరల్ మెడిసిన్ డాక్టర్స్ ఎండోక్రైనాలజీ & న్యూరో స్పెషలిస్ట్ మరియు కార్డియాలజీ విభాగానికి సంబంధించిన సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ చే వైద్య సేవలు 150 మందికి పైగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. వి. సత్యనారాయణ సెక్రటరీ ఎం. లక్ష్మీనారాయణ రెడ్డి ట్రెజరర్ మోహన్ రావు జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు సెక్రెటరీ చిన్నం గంగాధర్ రావు సి.హెచ్. మల్లిక్ అంగడాల సతీష్ బొగ్గావరపు తిరుపతయ్య నారాయణరెడ్డి ఎం. వీరశేఖర్ డాక్టర్ లక్ష్మీనారాయణ మరియు అనేక మంది వాకర్స్ మిత్రులు పాల్గొన్నారు.



శ్రీ గౌరీ శంకర స్వామివారి దేవస్థానంలో ఈరోజు మొదటి కార్తీక సోమవారం సందర్భంగా ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) శ్రీ యస్. వాసుదేవ్ గారు సతీసమేతంగా స్వామివారిని దర్శించుకుని.. అభిషేకం చేయిస్తున్న దృశ్యం.. అనంతరం మండపంలో పండితులు వారికి వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :

# పెందోట సాహితీ పురస్కారానికి గద్వాల సోమన్న ఎంపిక



**కర్నూలు,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రముఖ సాహిత్యవేత్త, బాలబంధు గద్వాల సోమన్న పెందోట సాహితీ పురస్కారానికి (2025)ఎంపికైనట్లు శ్రీవాణి సాహిత్య పరిషత్ అధ్యక్షులు పెందోట వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఈ సంస్థ వారు నిర్వహించిన బాలసాహిత్య సంపుటాల పోటీలలో సోమన్న విరచిత "తారాజువ్వలు" పుస్తకం బాలసాహితీ పురస్కారానికి ఎంపిక చేసి 16,నవంబర్ -2025న నగదు తో పాటు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.వీరు అనతి కాల వ్యవధిలో 84 పుస్తకాలు వ్రాసి ముద్రించడం విశేషం, గమనార్హం.అవార్డు గ్రహీత గద్వాల సోమన్న ను తోటి ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు మరియు విద్యార్థులు అభినందించారు.

# జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టము జరుగరాదు.. కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**● సోమవారం ఉదయం నుంచి గుడివాడ నియోజకవర్గం నందివాడలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి పర్యటించిన కలెక్టర్ బాలాజీ.. గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరినీ అప్రమత్తం చేశామనీ తెలిపిన కలెక్టర్.. ఏర్పాట్లు పరిశీలించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటనలు..**





**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టము జరగరాదని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నుంచి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడుతో కలిసి గుడివాడ నియోజకవర్గంలోని నందివాడ మండలంలోని పుట్టగుంట కాజువే దగ్గర వరద నీటి ప్రవాహాన్ని వారు పరిశీలించారు. అనంతరం జనార్దనాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి తుఫాను సహాయక ఏర్పాట్లపై సమీక్షించారు. పూరిల్లు, బలహీనంగా ఉన్న ఇల్లు ఎన్ని ఉన్నాయని, పునరావాసకేంద్రాన్ని ఏర్పాటు చేశారా లేదా అని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొదట్లో తహసిల్దార్ గురుమూర్తి విఆర్వోలు సరిగా సమాచారం చెప్పకపోవడంతో జాబితా లేకపోవడంతో జిల్లా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇకనైనా వెంటనే స్పందించి ఏర్పాట్లు ముమ్మరం చేయాలన్నారు. ఇదివరకు బుడమేరు ఉప్పొంగి పుట్టగుంట కాజు వే ప్రాంతంలో రాకపోకలకు చాలా ఇబ్బందులు కలిగాయని, అటువంటి పరిస్థితి మరలా వచ్చే అవకాశం ఉందని చాలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఏ ఒక్క ప్రాణ నష్టము జరగకుండా అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా మంచినీరు ఎక్కడ కూడా కలుషితం కాకుండా చూడాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో 142 పూరి గుడిసెలు ఉన్నాయని అందులో నివసిస్తున్న ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రానికి చేర్చాలన్నారు. ఎక్కడైనా రహదారి మార్గాల్లో చెట్లు గాని, విద్యుత్ స్తంభాలు గాని పడిపోతే రాకపోకలకు అంతరాయం కలగకుండా వెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేయాలన్నారు. గర్భవతులు 8 మందిని, డయాలసిస్ రోగులు ముగ్గరిని, కీమోతెరపి రోగులను ఇద్దరినీ ఆసుపత్రులకు పంపించారా లేదా అని విచారించి, పంపించారని చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు తదనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం మొత్తం గ్రామ, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరినీ అప్రమత్తం చేశామన్నారు జిల్లాలో ఇప్పటివరకు 188 పునరావాస కేంద్రాలను గుర్తించి సిద్ధం చేశామన్నారు. ఆ ఏర్పాట్లు ఎలా ఉన్నాయో పరిశీలించేందుకు జిల్లా ఎస్పీతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామన్నారు. పూరిల్లు, పాకలు, బలహీనమైన ఇళ్లల్లో ఉండే వారు వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు స్వచ్ఛందంగా రావాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. తదుపరి జిల్లా కలెక్టర్ గుడివాడ ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటుచేసిన కంట్రోల్ విభాగాన్ని పరిశీలించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి తుఫాను ముందస్తు జాగ్రత్తలపై శాఖల వారీగా సమీక్షించారు. ఏ ఒక్క ప్రాణ నష్టం జరగకుండా అందరూ బాధ్యత వహించాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ఎస్పీ వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ ఆర్డీఓ జి బాలసుబ్రమణ్యం, గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ వెంకటరావు, నందివాడ ప్రత్యేక అధికారి డిఐసి జిఎం ఆర్ వెంకటరావు, డి ఎల్ డి ఓ సునీత శర్మ, గుడివాడ మున్సిపల్ కమిషనర్ మనోహర్రావు, గుడివాడ ప్రత్యేక అధికారి సరళ, నందివాడ తహసిల్దారు గురుమూర్తి డిప్యూటీ ఎంపీడీవో భాష, డ్రైనేజీ డి ఈ నాగేంద్ర కుమారు పంచాయతీరాజ్ ఏఈ సూరిబాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రూపేష్,, గుడివాడ ఎంపీడీవో విష్ణు ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో జి శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కిస్మత్ రాణి, వ్యవసాయ అధికారి అనంతలక్ష్మి జల వనరుల శాఖ ఏఈ బేగ్ ఎంఈఓ బాలాజీ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మానవత సేవలు ఎనలేనివి..

**● రైల్వే గుడివాడ బ్రాంచి సెక్రటరీ శివశంకర్ ● మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో క్యాన్సర్ రోగికి ఆర్థిక సాయం..**



**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** స్థానిక మానవతా ఆఫీస్ లో జరిగిన నెలాఖరు సమావేశం లో రైల్వేలో ఎంప్లాయీస్ సంగ్ గుడివాడబ్రాంచ్ లో సెక్రటరీగా ఎన్నికయ్యి.. ఎంప్లాయిస్ ల సమస్యలను పరిష్కరించి, వారికి తలలో నాలుకగా వున్న చుక్క శివశంకర్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించి వారిని సన్మానించడం జరిగింది. ఆయన జన్మదినం సందర్భంగా తొలుత కేక్ కట్ చేయించడం జరిగింది. అనంతరం కేన్సర్ వ్యాధితో ఇబ్బంది పడుచున్న బోలపాటి నిరంజన్ బాబుకు వైద్యఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల చెక్కును అందజేసారు. తరువాత మానవతా సభ్యుడు కోన రామారావు తల్లిగారైన అప్పాయమ్మ వర్ధంతి సందర్భంగా మానవతా సభ్యులకు అల్పాహారాన్ని వితరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా సెక్రటరీ నందమూరి పద్మజ ఈ నెలలో జరిగిన సేవాకార్యక్రమాలను, ఆత్మీయ సహకారం, నైతిక సహకారం లను, ప్రజలు వినియోగించుకున్న ఫ్రీజర్ బాక్సులు, శాంతిరథముల వివరములను తెలియజేశారు. అలాగే కోశాధికారి బచ్చు రాధాకృష్ణ ఈ నెలలో జరిగిన ఆదాయ, ఖర్చులను వివరించారు. గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు దండమూడి సీతారామ స్వామి, చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు, ఉమ్మడి క్రృష్ణాజిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు పర్యావరణ పరిరక్షణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి, మానవతా సభ్యులు బొగ్గవరపు తిరుపతయ్య, భాస్కరరావు, రవి, మల్లిక్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఘంటసాల రామకృష్ణ, కార్యవర్గసభ్యులు సామి రామమోహనరావు, పోతార్లంక వీర లక్ష్మయ్య, మానవతా సభ్యులు హైమవతి, గంగాధరరావు, దుద్దు వెంకటేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ చలువాది మోహనరావు, సూరిబాబు, వి.నరేష్, సురేష్ లు మోక మాధవరావు, సూరిబాబు, గంగాధరరావు, పొట్లూరి శాయోజీరావు, ముఖ్య అతిథి శివశంకర్ సతీమణి పార్వతీదేవి, కుమార్తె అల్లుడు, ఇతర మానవతా సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ సీఎంఆర్ఎఫ్‌తో పాటు సంక్షేమ పథకాలు..

**● 15 మంది బాధిత కుటుంబాలకు.. సి.ఎమ్.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎపిఎస్‌డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మరియు టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ లు..**



**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు అని, పేద వర్గాల ఉన్నతికి ఎన్టీఆర్ స్ఫూర్తిని సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని కూటమి నాయకులు అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో నియోజకవర్గ పరిధిలోని 15మంది బాధిత కుటుంబాలకు సుమారు రూ. 7 లక్షల 15 వేల సి.ఎమ్.ఆర్.ఎఫ్. చెక్కులను కూటమి నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధిత కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కష్టకాలంలో అండగా ఆదుకున్నారంటూ సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాములకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదవర్గాల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనారోగ్య సమస్యలతో కష్టకాలంలో ఉన్న పేదవర్గాలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచిందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సుమారు మూడు కోట్లు ఏడు లక్షల 15 వేల రూపాయల చెక్కులు ఇప్పటివరకు అందించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, వెనిగండ్ల రామకృష్ణ (నాని), గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, జగన్మోహన్రావు, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, దింట్యాల రాంబాబు, పంద్రాజు సాంబశివరావు, మజ్జాడ నాగరాజు, పోలిసీ ఉమా, పెద్దు వీరభద్రరావు, వల్లబనేని రంగబాబు, వెంకట్రావు, మేక వెంకటేశ్వరరావు, లింగం చిట్టిబాబు, దేవేంద్రుడు, రమేష్ చౌదరి, ప్రభాకర్ రెడ్డి, సీతయ్య, పి. హరిబాబు, బాబి, మరీదు కరుణ, మల్లికా బేగం తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ రెయిన్బో అధినేత పుట్టి రాముకు అబ్దుల్ కలాం అవార్డు ప్రధానం..



**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** సత్యనారాయణపురంలోని వికాస్ రెయిన్బో పాఠశాల అధినేత పుట్టి రామచంద్రశేఖర్ (రాము) ప్రతిష్టాత్మక జాతీయ అబ్దుల్ కలాం ప్రతిభ అవార్డును అందుకున్నారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ అండ్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 26వ తేదీ ఆదివారం గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, మరియు ఆర్గనైజేషన్ పెద్దలు పుట్టి రామచంద్రశేఖర్ కు డాక్టర్ అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డును అందజేశారు. విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవకు గాను ఈ అవార్డును రామచంద్రశేఖర్ అందుకున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యా ప్రముఖులతో కలిసి అవార్డును అందుకోవడం గర్వకారణం గా ఉందని గుడివాడ వికాస్ రెయిన్బో పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రామచంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయి ప్రతిభ అవార్డు అందుకున్న రామచంద్రశేఖర్ ను పలువురు గుడివాడ పట్టణ ప్రముఖులు, అప్ప నాయకులు, వికాస్ రెయిన్బో పాఠశాల అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# పార్టీ బలోపేతం దిశగా ప్రతి కార్యకర్త కృషిచేయాలి -గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ..



**గుడివాడ,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** పార్టీ ని బలోపేతం చేసే దిశగా ప్రతి ఒక్కరు పని చేయాలని గుడివాడ జనసేన ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం జనసేన పార్టీ నియోజకవర్గం కార్యాలయంలో గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ లో గుడివాడ పట్టణం -31 వ వార్డ్ నుంచి భారీ చేరికలు జరిగాయి. గుడివాడ జనసేన పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్ చొరవతో అమనపు అరవింద్ కుమార్ నేతృత్వంలో 30 మంది యువకులను జనసేన పార్టీలో జాయిన్ చేశారు. ఈ సందర్భంగా బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ పార్టీ ని బలోపేతం చేసే దిశగా పని చేయాలని సూచించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. వార్డ్ లో సమస్యలను తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాస రావు, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, పడాల పూర్ణ, ఇమ్మిడిశెట్టి భాను, యక్కల శ్రీనివాస రావు, షరీఫ్, పరుచూరి రాజేష్, నీల్లా సాయి కృష్ణ, జనపాల కిరణ్, సుంకర వెంకట్, సత్యనారాయణ, తోట వెంకటేష్, ప్రసాద్ మరియు వీరమహిళలు కళ్యాణి, దుర్గా, సౌమ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని ఆలయం కు ఆర్టీసీ బస్సు

- పాజిటివ్ గా స్పందించి తక్షణమే బస్సు సౌకర్యం కలిగించిన ఆర్టీసీ అధికారులకు ధన్యవాదాలు
- దేవస్థాన చైర్మన్ గుమ్మ గంగరాజు యాదవ్, ముఖ్య సలహాదారులు పి.ఎల్.పి. యాదవ్




**మార్కాపురం,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** శ్రీ వేనూతుల కాటంరాజు, గంగాభవాని ఆలయ ఆవరణలో కమిటీ ముఖ్యుల సమావేశం జరిగింది. కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేయడం అనే అంశం మీద చర్చించడం అయినది. నిర్వహించడం అనేది తీర్మానించుకొని తేదీని ప్రకటిస్తామని కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయం ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ తెలియజేశారు. అనేక రోజులుగా కాటమరాజు స్వామి ఆలయం వరకు బస్సు సౌకర్యం లేక ప్రతి గురు వారం మరియు ఆదివారం వస్తున్నటువంటి భక్తులు అనేక కష్టనష్టాలు కోర్చి స్వామి వారి దర్శనాలు చేసుకోవడం జరుగుతుంది. కాబట్టి మార్కాపురం ఏపీఎస్ఆర్టీసీ వారు గుండంచర్ల గ్రామం వరకు వెళు న్నటువంటి బస్సులను నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి కాట మరాజు ఆలయం వరకు నడపవలసిందిగా ఒంగోలు జిల్లా రీజినల్ మేనేజర్ ని కమిటీ చైర్మన్ సంప్రదించగా వారు ఎంతో పాజిటివ్ గా స్పందించారు. కమిటీ వినతిని ఆలకించినటువంటి ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాన్ని రూపొందించుకొని మార్కాపురం నుండి కాటంరాజు దేవస్థానం వరకు రోడ్డు మ్యాప్ ను పరిశీలించి బస్సు నడపడానికి ఎలాంటి అభ్యంతరం లేదని తెలియజేశారు. వారి యొక్క సూచనలు మేరకు మార్కాపురం ఆర్టీసీ డిఎం నరసింహులు శనివారం తనను కలిసినటువంటి ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి.ఎల్. పి. యాదవులకు రేపటినుండి ప్రతి ఆదివారం 6 సింగిల్ ట్రిప్పులు బస్సులు నడుపుతామని హామీ ఇవ్వడంతో తాము వారిని అభినందించి వచ్చామని కమిటీ సభ్యులు తెలియజేశారు. రోడ్డు రవాణా సంస్థ అధికారులు ఇచ్చిన మాట మేరకు ఆదివారం బస్సును గుండంచర్ల ద్వారా కాటంరాజు దేవస్థానం వరకు నడిపించి సుమారు 40 మంది ప్రయాణికులకు ఆనందాన్ని కలిగించారని కమిటీ చైర్మన్ తెలియజేశారు. కావున భక్తులందరూ కూడా ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఆలయ సందర్శనకు ప్రతి ఆదివారం ఆర్టీసీ బస్సు సౌకర్యమున్నన్దున నిశ్చింతగా రావలసిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్ మేకనబోయిన గురు ప్రసాద్ యాదవ్ ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ బండి రాజగోపాల్ యాదవ్ నక్క శ్రీనివాస్ యాదవ్ ముంగమూరి నారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించండీ

-పిలుపు నిచ్చిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**హైదరాబాద్,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సినీ నిర్మాత మరియు పేదల పాలిటి పెన్నిధి అయిన చిన్న శ్రీశైలం కుమారుడు నిఖార్సయిన నాయకుడు, నిజాయతి గల నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పక్షాన నడిచే రథసారధి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాల ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా భేరీ రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ సినీ కార్మికులకు అండగా నిలిచిన నేత, కష్టమని వచ్చిన వారికి నేనున్నాను అని నీడనిచ్చే నాయకుడు, సమస్య అని వస్తే నేనున్నా అని తోడు వచ్చే సేవకుడు మొత్తానికి ప్రజల పాలిట ఒక కల్మశం లేని కపటం లేని నాయకుడు మన యువ నేత శ్రీ నవీన్ యాదవ్ గారు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఉన్న ఎస్సీ ఎస్టీ మైనార్టీ కుల సంఘాల నాయకులతో చర్చిస్తూ భావితరాలు బాగుండాలనే ఉద్దేశంతో ప్రజల కష్టసుఖాలను పంచుకునే నాయకుడు మనకు ఉన్నాడు అని కుల సంఘాల నాయకులు అందరూ కలిసి ప్రజలను అప్రమత్తం చేసి సరైన నాయకుడు మన శ్రీ నవీన్ యాదవ్ గారిని అత్యధిక మెజార్టీతో ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు శంకర్ యాదవ్, మధుకర్ యాదవ్, మాజీ సర్పంచ్ దాస్ యాదవ్, సుధాకర్ యాదవ్, యాదగిరి యాదవ్, కృష్ణ గౌడ్, రాజు ముదిరాజ్, పద్మశాలి సంఘం మధు, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, రజక సంఘం కిషోర్, మరియు వివిధ బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జక్కంపూడి లో వైభవంగా సత్యసాయి బాబా పల్లకీ సేవ






**విజయవాడ రూరల్ /జి.కొండూరు,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** విజయవాడ రూరల్ మండల పరిధిలోని జక్కంపూడి గ్రామం లో పుట్టపర్తి సత్యసాయి బాబా వారి శత వర్షితోత్సవ జయంతి వేడుకలు ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు.విజయవాడ పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి సీతారామపురం వారి సారధ్యంలో శత వర్షితోత్సవ జయంతి వేడుకలు పెద్ద ఎత్తున జరిగాయి.శ్రీ సత్యసాయి బాబా మందిరం పుట్టపర్తి నుంచి నిర్వాహకులు శ్రీ సాయిబాబా వారి పాదుకలు తీసుకువచ్చి జక్కంపూడి గ్రామం లోని పురవీధులలో ఊరేగించారు.ఈ సందర్భం గా గ్రామంలో భక్తులు సాంప్రదాయ బద్దంగా స్వామివారి పల్లకి సేవకు ఘనంగా స్వాగతం పలికారు.బిందెలతో నీళ్ళుపోసి, హారతులు ఇచ్చారు.అనంతరం 25మంది భక్తులు స్వామి వారి పాదుకలను వారి వారి ఇళ్లలోకి తీసుకువెళ్ళి హారతులిచ్చారు. సత్యసాయి సేవా సమితి సీతారామపురం వారు భక్తులకు తీర్థ ప్రసాదాల ను అందజేశారు.అలాగే గ్రామంలో 16మంది వయో వృద్దులు 13 మంది వికలాంగు లకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.మరో 100 కుటుంబాలవారికి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పదాధి కారులు, 30 మంది సేవాదళ్ సభ్యులు, మహిళా భక్తులు, గ్రామస్తు లు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.

# బోలా శంకరుడికి అత్యంత ప్రీతికరం ఆలయ పూజారులు





**విస్సన్నపేట,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయంలో కార్తీక తొలి సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఆడపడుచులు కార్తీక దీపారాధనలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. బోలా శంకరుడికి సోమవారం అంటే అత్యంత ప్రీతికరమని సోమ అంటే ఉమాసమేతుడు అని అర్థమని అనగా పార్వతీ సమేత మహా శివుడు అని అర్థం వస్తుందని సోమవారం రోజు పరమేశ్వరుడికి చేసే పూజలు అత్యంత విశిష్టమైనదిగా భావిస్తారని ముఖ్యంగా కార్తీక సోమవారం రోజు ఆచరించే పూజలు మరింత విశిష్టమైనవిగా మన పురాణాలు చెప్పడం జరుగుతోందని శివుడికి చేసే అభిషేకం మహా పుణ్యవంతమైనదని పవిత్రమైన కార్తీక మాసానికి ఒక ప్రత్యేకత ఉన్నదని ఈ మాసంలో వ్రతాలు నోములు వలన సులభంగా పుణ్యం లభిస్తుందని కార్తీక పురాణం ద్వారా తెలుస్తుంది అన్నారు. శరత్‌ఋతువు ఉత్తరార్థంలో వచ్చే ఈ కార్తీకమాసంలో ప్రతిరోజు ఒక పర్వదినమేనని అందుకే కార్తీక మాసంతో సమానమైన మాసం హిందువులకు మరి ఒకటి లేదని మన వేద పండితులు చెబుతారన్నారు. కార్తీక మాసంలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పటణం, దీపారాధన, ద్వీప దానం, సాలగ్రామ పూజ అభిషేకం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఉసిరి చెట్టు పూజ వన సమారాధన వంటివి ప్రతి ఇంట జరుపుకోవాలని వారు తెలియజేశారు. శ్రీ మహావిష్ణువు ఆషాడ శుక్లదశమి రోజు పాలసముద్రంలో శేష పాన్పుపై యోగ నిద్రలోకి వెళ్లి తిరిగి కార్తీక శుక్ల ద్వాదశి నాడు నిద్ర నుండి లేవడం జరుగుతుందని అందుకే ఈ కార్తీకమాసానికి భక్తులు మరింత ప్రాముఖ్యతను ఇస్తారని చెప్పారు. ఈ మాసంలో చెరువులు, బావులు,పిల్ల కాలువల ఇలా ఇందు కలదు అందు లేదు అనే సందేహం లేకుండా పవిత్ర జలాలు ఎక్కడ ప్రవహించిన అందందే వైకుంఠవాసుడైన శ్రీమహావిష్ణువు నివసిస్తారని అందుకే ఈ మాసంలో పవిత్ర స్థానాలకు ఒక ప్రత్యేకత ఉన్నదని కార్తీకంలో శివాలయంలో లేదా వైష్ణ ఆలయంలో సాయం సంధ్య సమయంలో దీపం పెట్టి స్వామిని పూజిస్తే ఆయురారోగ్యాలు సకల శుభాలు దుష్ట పీడనివృతి జరుగుతాయని కార్తీకమాసం వ్రతాన్ని ఆచరిస్తే పాప నాశనం మోక్ష ప్రాప్తి లభిస్తుందని వేదాల ద్వారా తెలుస్తుంది అని తెలిపారు. కార్తీక మాస సోమవారాలలో ఆచరించే స్నానం దానం జపం రెట్టింపు ఫలితాలు ఇస్తాయని ఆలయాలలో చేసే దీపదానం వల్ల సర్వపాపహరణం కలుగుతుందని ఈ మాసంలో తులసి దళాలు గంధంతో సాలగ్రామాన్ని అర్చించటం అత్యంత క్షేమదాయకమని సాలగ్రామాన్ని ఉసిరి చెట్టు కింద కూడా పూజించడం పరమ పవిత్రమని శివునికి ప్రత్యేక అభిషేకాలతో పాటు తులసి, జాజి, మారేడు, అవిశ పూలు,మల్లెపూలు, గరిక వంటి వాటితో పాటు గంధం, పుష్పం,ధూప దీపాలతో కూడా అర్చన చేయడం జరుగుతుందని ముఖ్యంగా వణసమారాధన చేసే సమయంలో కుషి చెట్టుకు పూజించడం వలన యముడి బారిన పడకుండా బయటపడే అవకాశం ఉంటుందని మన గ్రంధాలు చెబుతున్నాయి అన్నారు.

## పూల అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ అమ్మవారు....



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న శ్రీ గోపయ్య స్వామి సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మ వారు కార్తీక మాసం ఐదు వారాలు ఐదు అలంకరణలలో అమ్మ వారు దర్శనం ఇవ్వనున్నారు. ఆదివారం విశేషంగా పూల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అలంకరణకు అవసరమైన పూలు వత్సవాయి మండలం చిట్యాల గ్రామస్తులు మారెళ్ళ పుల్లారెడ్డి దంపతులు సమకూర్చారుదేవస్థాన అధికారులు పటిష్టంగా ఏర్పాట్లు చేసి ప్రతి ఒక్క భక్తుడికి దర్శనం కలిగే విధంగా చూసారు. ఆదివారం సుమారు 301 కిలోల పూలు. 51 రకాల పూలతో కార్తీక మాసం సందర్భంగా ఈ పూల అలంకరణ నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన పూజారి మర్రే బోయిన గోపి బాబు తెలిపారు..

## ఎంపీ కేశినేని చిన్ని గురించి పోస్టులు పెట్టిన వ్యతిరేకంగా మాట్లాడిన సహించం



**తిరువూరు,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** నియోజకవర్గ ఏ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలో విలేకుల సమావేశం జిల్లా టిడిపి బీసీ సెల్ సెక్రటరీ చల్లారి గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కొలకపూడి శ్రీనివాసరావు గత కొద్ది రోజులుగా ఎంపీ కేశినేని చిన్నిపైని చేసిన ఆరోపణలు అన్ని అవాస్తవం ఈ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 20 సంవత్సరాలుగా గెలవలేదు చిన్ని ఈ నియోజకవర్గంలో అడుగుపెట్టి కార్యకర్తల్లో మనో ధైర్యాన్ని నింపికార్యకర్తల్లో నింపి నియోజకవర్గ పై దృష్టి పెట్టి నీకు సీట్ ఇప్పించి 20,000 మెజారిటీతో గెలిపించింది ఎంపీ చిన్ని ఈరోజు నాయకులు కార్యకర్తలు అందరూ ఎంపీ గారి వెనక నడుస్తున్నాము అంటే ఆయనకు కార్యకర్తల ఎలా కాపాడుకోవాలి తెలుసు నీవు ఏ రోజైనా కార్యకర్తలు పట్టించుకున్నావా కార్యకర్తను పిలిచి మాట్లాడావా నీకు ఈ నియోజకవర్గం పై ఏ హక్కు ఉందని ఎంపీ గారిని తిరగనివ్వనంటున్నావు నువ్వు ఎక్కడ పుట్టావు యాడ పెరిగావు ఈ నియోజకవర్గ నీ సొత్తు కాదు ఇంకొక్కసారి ఎంపీ గారి గురించి వ్యతిరేకంగా మాట్లాడిన వ్యతిరేకంగా పోస్టు పెట్టిన సహించేది లేదు అంటూ ఎమ్మెల్యేని హెచ్చరించారు

# కూటమి ప్రభుత్వంలో సాగర్ 3వ జోన్ కు సాగునీటి విప్లవం



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3వ జోన్ కు ఆగస్టులోనే సాగర్ వరద జలాలు రావటం సాగునీటి విప్లవమని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం సాగర్ వరద జలాలను పూర్తిస్థాయిలో విడుదల చేసిన నేపథ్యంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ పరిధిలోని బాపులపాడు మేజర్ చివరి ఆయికట్టుకు చేరుకున్న నేపథ్యంలో సోమవారం ఉదయం బాపులపాడు మండలం సింగన్నగూడెం గ్రామంలో బాపులపాడు మేజర్ 14వ కిలోమీటర్ దిగువున కోమటికుంట చెరువు, తుమ్మలకుంట చెరువుకు విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మల్లవల్లి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు, నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. సీతారావమ్మ, రంగన్నగూడెం ఉప సర్పంచ్ బెజవాడ వెంకటకృష్ణారావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు ప్రభుత్వ వి యార్లగడ్డ వెంకట్రావు విశేష కృషి వలన నియోజకవర్గంలోని చిట్ట చివరి ప్రాంతమైన బాపులపాడు మేజర్ కు సాగర్ వరద జలాలు పూర్తిస్థాయిలో వచ్చాయని ఈ నీటిని వృధా కాకుండా ఆయకట్టు దారులు సద్వినియోగం చేసుకొని చెరువులను నింపుకొని భూగర్భ జలాలను పెంపొందించడానికి కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లో 250 పై చిలుకు చెరువులను సాగర్ వరద జలాలతో నింపడం జరిగిందని బాపులపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో ఎగువన ఉన్న 15 చెరువులను సాగర్ వరద జలాలతో నింపడం జరిగిందని ఇంకా ఆయకట్టు లోని రేమల్లె, వేలేరు నీటి సంఘాల పరిధిలో చెరువులు నింపవలసి ఉందని కాలువ ఎగువ బాగాన ఉన్న సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు యూటీల దగ్గర నీటి వృధాని అరికట్టి వరద జలాలు చివర ప్రాంతానికి చేరుకోవటానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆయకట్టులో రాబోయే రెండు రోజుల్లో మోంతా తుఫాన్ తో అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున నీటి సంఘాల అధ్యక్షులు, ఆయకట్టుదారులు అప్రమత్తంగా ఉండి చెరువులకు, కాలువలకు గండ్లు పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రంగన్నగూడెం నీటి సంఘం ఉపాధ్యక్షులు బత్తుల సాంబశివరావు, నీటి సంఘాల ప్రతినిధులు అక్కినేని ధర్మరాజు, మరీదు వీరాంజనేయులు, అక్కినేని కృష్ణాజి, చలమాల శేషయ్య, తమ్మిశెట్టి రంగారావు, అక్కినేని సత్య ప్రసాద్, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటుడుసుమన్ ను సత్కరించిన టీడీపీ నాయకులు చెన్న కేశవ రావు



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** నందిగామలో ఒక ప్రైవేట్ ఫంక్ష న్ కు హాజరయ్యేందుకు వచ్చిన సినీ నటుడు సుమన్ ను పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ నాయకులు నూతలపాటి చెన్నకేశవరావు మర్యాద పూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా సుమన్ ను దుశలువలతో సత్కరించి తిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈరోజు బిజీ షెడ్యూల్ ఉండటం వల్ల రాలేకపోతున్నానని మరోసారి వచ్చినప్పుడు తప్పకుండా అమ్మవారిని దర్శించుకుంటానని సినీ నటుడు సుమన్ తెలిపారు.

## బూరగడ్డ ను కలసిన ముక్కొల్లు పిఏసిఎస్ అధ్యక్షుడు సమ్మెట



**పెడన,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం లోని గూడూరు మండలం ముక్కొల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పిఎ సిఎస్) త్రిసభ్య కమిటీ చైర్మన్ సమ్మెట రాఘవ ప్రసాద్ (నాని) సోమవారం నాడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేద వ్యాస్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నానీని ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. సొసైటీ పరిధిలోని రైతులకు మంచి సేవలు అందజేయాలని వ్యాస్ కోరారు. సొసైటీ సభ్యులకు తన వంతు సహకారం అందిస్తానని నాని అన్నారు.

# కోలాహలంగా ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన..

-సీనియర్ జర్నలిస్ట్ చిట్టా రవికుమార్ కు సత్కారం





**పెడన,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన శ్రీ వాసవి మహిళా మండలి వారి సహకారంతో స్థానిక బంటుమిల్లి రోడ్డు లోని చిట్టూరి మాధవరావు తోటలో నిర్వహించిన 28వ ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన కార్యక్రమం కోలాహలంగా జరిగినది. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములలో వంకదారు గుప్తా లక్ష్మి ఆలపాటి ఆనంద విటల్ ధనలక్ష్మి తమ్మన శ్రీనివాస రామ కుమార్ మాధవి దంపతులచే కోట సతీష్ శర్మ గారి యాజ్ఞకమున అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన శ్రీ వాసవి మహిళా మండలి వారి కార్యవర్గ సభ్యులు లలిత పారాయణ లింగాష్టకం అత్యంత భక్తిశ్రద్ధలతో చదివారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ విభాగం మీడియా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన మచిలీపట్నానికి చెందిన కలంకౌంటర్ సంపాదకులు చిట్టా రవికుమార్ ను అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్నా పట్టణ ఆర్యవైశ్య స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు పలువురు పుష్పగుచ్చం ఇచ్చి దుశ్శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కారుమూరి రాజేంద్రప్రసాద్ పుట్టి కృష్ణ ప్రసాద్ ఎందురి సుబ్రహ్మణ్యం పెడన మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్రప్రదేశ్ విభాగం కృష్ణాజిల్లా అధ్యక్షులు మామిడి వెంకట ప్రసాదరావు తదితరులు రవికుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా నృత్యకారిణి సబ్బిశెట్టి లహరి భగవద్గీత గోల్డ్ మెడలిస్టు చిట్టూరి ధరణి ఆర్యవైశ్య బాల బాలికలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటల పోటీలు నిర్వహించి పదిమంది విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పెడన పట్టణ మండల పరిసర ప్రాంత ఆర్యవైశ్య సోదర సోదరీమణులు రెండు వేలమంది పాల్గొని వన సమారాధన కార్యక్రమంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా ప్రధాన కార్యదర్శి కే టి మురళీకృష్ణ ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు జల్లూరి రాంబాబు కొల్లిపర నరసింహారావు కార్యదర్శులు కోడూరు రమేష్ జవాజి నాగు సమయం మంత్రి కుమార్ కార్యవర్గ సభ్యులు మాతా సాయి బోధన పల్లి శ్యాంప్రసాద్ కొల్లిపర పవన్ కుమార్ తాడేపల్లి రామకృష్ణ ఉదయగిరి గోపాల్ పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేశ శ్రీనివాస్ కార్యనిర్వహక అధ్యక్షులు జల్లూరి చిట్టి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం కు శంకుస్థాపన కార్యక్రమం

లక్షల్లో విరాళాలు ఇచ్చిన పలువురు దాతలు.....




**పెనుగంచిప్రోలు,అక్టోబరు 27 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు ( ఒక నాటి పేద కాంచీ పురం ) గ్రామంలో మునేటి ఒడ్డున నూతనంగా చేపట్టిన శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణం కొరకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బేనార్జీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో నే శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవాలయ నిర్మాణం కొరకు పెనుగంచిప్రోలు గ్రామం కు చెందిన కీ :శే.. దివ్వెల రాజేశ్వర రావు కుమారులు నారాయణ రావు వెంకటేశ్వర రావు లు 5 లక్షల 54 వేల 116/ రూపాయలు విరాళం గా అయ్యప్ప స్వామి సేవా సమితి అధ్యక్షులు వాసిరెడ్డి బేనార్జీ కీ అందజేశారు. అలాగే వత్సవాయి మండలం లోని పాత వేమవరం గ్రామం కు చెందిన మాదల శ్రీనివాసరరావు రెండు లక్షల నూట పదహారు రూపాయలు అయ్యప్ప స్వామి దేవస్థాన నిర్మాణానికి విరాళం గా వాసిరెడ్డి బేనార్జీ కీ అందజేశారుఈ విరాళాలు ఇచ్చిన వారికి ధన్యవాదములు తెలుపుతూ వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ శివ భగవాన్ ఆశీస్సులు ఎల్ల వేళలా వుండాలని కోరుకుంటున్నాము అన్ని వాసిరెడ్డి బేనార్జీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో చింతల వెంకట సీతారామయ్య, గజ్జి కృష్ణ మూర్తి, చుంచు రమేష్ బాబు, వేమూరి కోటేశ్వరరావు, పచ్చా నాగబాబు, గింజుపల్లి వెంకటేశ్వరరావు, రేగండ్ల రవి, పంతులు శాస్త్రి తదితర భక్తులు పాల్గొన్నారు..

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188